ఆంధ్ర సచిత్ర వారపత్రిక

		రు.	న.పై.
సంవత్సరం చందా	...	13	00
అర్ధ సంవత్సరం చందా	...	6	50
విడి ప్రతి	...		25

భారతి (సాహిత్య మానవత్రిక)

సంవత్సరం చందా	...	12	00
అర్ధ సంవత్సరం చందా	...	6	00
విడి ప్రతి	...	1	00

ఆంధ్రపత్రిక

30/50

Regd. No. M 1118

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం 50 : సంచిక 106

కవిరాజ్ ఎన్.ఎన్.సేన్ వారి
సిద్ధమకరధ్వజ
శరీరములోని అశక్తతను అణగద్రొక్కి మెదడుకు, అవయవములకు ఉత్తేజాన్ని కలిగించును.
కవిరాజ్ ఎన్.ఎన్.సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
18/1, 19 లోయర్ చిత్పూర్ రోడ్, కలకత్తా - 1.

బుధవారం 17-7-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

ఈ వారాంతంలోగానే కేంద్రమంత్రివర్గం పునర్నిర్మాణం

శ్రీ సంజీవయ్యకు స్థానం? కొన్ని ఆశ్చర్యకరమైన మార్పులు వుండే సూచన

మరికొందరు మంత్రులను తొలగించి సంఖ్య తగ్గించే అవకాశం: ప్రధాని సమాలోచనలు

(ఆంధ్రపత్రిక ఢిల్లీ ప్రతినిధి) న్యూఢిల్లీ, జూలై 16 :

కేంద్రమంత్రివర్గంలో చేయదలచిన మార్పులవిషయమై వారంరోజులలోపలే ప్రధాన మంత్రి ఒక ప్రకటన చేయగలరని, ఈ పునర్నిర్మాణంవిషయంపై ఆయన తన సహచరులతో చర్చిస్తున్నారని తెలియవస్తున్నది. అంతేగాక మంత్రివర్గంలో జరిగే ఈ పునర్నిర్మాణంలో కొన్ని "ఆశ్చర్యాలు" కూడా ఉండగలవని ఇక్కడివారు భావిస్తున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యకు మంత్రివర్గంలో స్థానం లభ్యమవుతుందని తెలుస్తున్నది.

చైనా దురాక్రమణ ప్రారంభమైనదగ్గరనుంచీ, పరిపాలనావ్యవహారాన్ని "యుద్ధ పద్ధతి"లో పెట్టవలసిందని ప్రధానమంత్రికి ముఖ్యులైనవారు సలహా ఇస్తూవచ్చారు. అట్లా జరగాలి అంటే మంత్రివర్గం సభ్యులసంఖ్యను తగ్గించాలనికూడా ఆయనకు సూచిస్తూవచ్చారు.

అందువల్ల ఇప్పుడు కేంద్రమంత్రిమండలిలో గట్టి శస్త్రచికిత్స జరగవచ్చునని, అదిగనుక జరిగితే మరికొంతమంది మంత్రులు, సహాయమంత్రులు, ఉపమంత్రులు కేంద్రమంత్రిమండలినుంచి తొలగింపబడవచ్చునని తెలుస్తున్నది.

ముఖ్య సమస్యలు

ఈలోగా ప్రభుత్వం అతి ముఖ్యమైన సమస్యలను కొన్నింటిని ఎదుర్కొనవలసిన అవసరం ఏర్పడుతున్నది. నిర్బంధపు పొదుపు పథకానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టులు సంతకాల ఉద్యమాన్ని ప్రారంభించారు. కొత్త పన్నులకు గూడా వ్యతిరేకంగా పని చేస్తున్నారు. బ్యాంకులను జాతీయం చెయ్యవలసిందని కోరుతున్నారు. అట్లాగే ఎగుమతి, దిగుమతి వ్యాపారాలను గూడా జాతీయం చేయవలసిందిగా వాదిస్తున్నారు. ఇప్పుడు సంతకాలతోడి ఒక పెద్ద మహజరును సంతకాలు చేసినవారిలోనుంచి వచ్చి పార్లమెంటుకు సమర్పించాలని వారి ఆలోచన.

ఇక్కడ జరిగిన కార్మిక మహాసభలో పాల్గొన్న కార్మిక ప్రతినిధులలో అధికులు ఈ నిర్బంధపు పొదుపు పథకానికి వ్యతిరేకతను వ్యక్తం చేశారు. ఆ పథకాన్ని తాము ఆమోదించవలసిన అవసరము, అగత్యము లేదని తెలియజేశారు. ధరలు వూరికే పెరుగుతూ ఉండగా, ఈ పథకం అర్థం లేనిదిగా తయారవుతున్నదని గూడా వాదించారు. అందువల్ల ఇప్పుడు ఈ సమస్య కేంద్ర ప్రభుత్వానికి ఒక గడ్డు సమస్యగా తయారై వూరుకుంది.

రోమ్‌కు గార్‌బ్రైత్ ప్రయాణం

కలకత్తా, జూలై 16 : శ్రీ గాల్‌బ్రైత్ నేడు ఇక్కడినుంచి రోమ్‌కు బయలుదేరి వెళ్లారు. అమెరికకు చేరుకునేలోగా ఆయన కొన్ని ఐరోపాదేశాలలో పర్యటిస్తారు.

సంహోకోసను ఒక మత గురువు దగ్గరకు వెళ్లాడు. జరిగిందంతా ప్రభుత్వానికి తెలియజేయవలసిందిగా ఆయన సలహా ఇచ్చాడు. దాని మీద మహారాష్ట్ర ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖ పురస్కరించుకొని బొంబాయి పోలీసులు ధనుస్ రంగస్వామిని అరెస్టుచేసి, మద్రాస్‌కు సర్వమానమున పంపారు. మద్రాస్ పోలీసులు వానిని తీసుకొనివచ్చి పోలీసు కస్టడీనుంచి తప్పించుకున్న నేరానికి కేసు నడుపుతున్నారు.

భారత్‌కు అమెరికా, బ్రిటన్‌లనుంచి రాకెట్లు

ఉన్నతాధికారుల అంగీకృతి: హంటర్ విమానాలలో అమర్చే అవకాశం

న్యూఢిల్లీ, జూలై 16 :

భారత విమానబలానికి ఆకాశంనుంచి ఉపయోగించడానికి వీలైన రాకెట్లను సమకూర్చడం విషయమై బ్రిటన్, అమెరికాల్లో సౌముఖ్యం ఏర్పడినట్లు, ఇప్పుడు ఈ రాకెట్లను సమకూర్చగలమని ఆ దేశాల ఉన్నతాధికారులు భారత్‌కు తెలియజేసినట్లు తెలియవస్తున్నది.

అయితే ఈ రాకెట్లలో ఏ రకం రాకెట్లను సమకూర్చే విషయంలో ఇంకా నిశ్చయం కాలేదు. బ్రిటిష్‌వారు "ఫైర్‌స్ట్రీక్" అనే రాకెట్‌ను తయారు చేస్తున్నారు. అమెరికా రాకెట్లలో "సైడ్ విండర్లు" ఉన్నాయి. రెండు రకాల రాకెట్లను సమకూర్చే వీటిని నవ్—సేనిక్ హంటర్ ఫైటర్ విమానాలలో అమర్చాలని ఇప్పుడు ఆలోచనలు కొనసాగుతున్నట్లు తెలుస్తున్నది.

కాని, ఈ రెండు రకాల రాకెట్లలోను దేనిని హంటర్ విమానాలలో అమర్చవచ్చో నిపుణులు ఇంకా తేల్చలేదు.

ఇందులో దేనిని వాడాలన్నా, లేక రెంటిని వాడుకోవచ్చునని అనుకున్నా, ఉన్న విమానంలో కొన్ని మార్పులు చేయవలసివుంది. ఆ మార్పులను ఆ విమానాలలో ఇక్కడే చేయవచ్చునని పరిశీలకులు అంటున్నారు. ఇందుకు కొంత సాంకేతిక నైపుణ్యం అవసరం. బ్రిటన్, అమెరికాలు ఆ సాంకేతికులను సమకూర్చగలరని గూడా అనుకుంటున్నారు.

అమెరికా, బ్రిటన్‌లనుంచి ఏ యే రకాల ఆయుధ సామగ్రి, రక్షణ పరికరాలు ముందు అవసరమో తేల్చడానికి ఇప్పుడు బ్రిటన్, అమెరికా, భారత దేశాలమధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయి. ఇది తేలితే, కొత్త నవోయాన్ని సమకూర్చడాన్ని గురించిన కార్యక్రమం నిర్ణయం అవుతుంది.

ఆడంబరాలను విడనాడండి దేశసంపదను వృధాకానీయకండి

శ్రీ జాన్ స్ట్రాచీ మరణం

బ్రిటిష్ మాజీ మంత్రి

లండన్, జూలై 15 : 1946–51 మధ్య కాలంలో బ్రిటిష్ యుద్ధమంత్రిగాను, ఆహార మంత్రిగాను పనిచేసిన శ్రీ జాన్ స్ట్రాచీ నేటి ఉదయం ఇక్కడ మరణించారు. ఆయన వయస్సు 62 సంవత్సరాలు.

శ్రీ స్ట్రాచీ శస్త్రచికిత్సకోసం జూలై 9 వ తేదీన కింగ్ ఎడ్వర్డ్ సెవెన్త్ హాస్పిటల్‌లో చేరారు. శస్త్రచికిత్స విజయవంతంగా కొనసాగిన మీదట ఆయన చక్కగా కోలుకుంటున్నారు. ఇంతలో హఠాత్తుగా గుండెజబ్బువచ్చి ఆయన మరణించారు.

శ్రీ స్ట్రాచీదండే (స్కాట్‌లాండ్) నియోజకవర్గంనుంచి పార్లమెంటుకు ఎన్నికైన లేబర్‌పార్టీ సభ్యుడు.

భారత ఉపఖండం అభివృద్ధి పట్ల శ్రీ స్ట్రాచీ విశేషమైన ఆసక్తి ప్రదర్శించేవారు. ఆయన భారత పాకిస్తాన్ దేశాలలో సుహృద్భావ పర్యటనజరిపి రెండుమాసాలైనా కాలేదు. చైనీయుల దురాక్రమణవల్ల భారత దేశం రాజకీయపరిస్థితిపై కలిగే ప్రభావం ఏమిటో శ్రీ స్ట్రాచీ పర్యటనవల్ల బ్రిటిష్ లేబర్‌పార్టీ సమగ్రంగా అవగాహనచేసుకోగలిగింది.

విద్యాసౌకర్యాల కోసం విదర్భ విద్యార్థులహర్తాళ్

300 పాఠశాలల్లో గైర్‌హాజర్ : నాగపూర్‌లో కొంత గలభా

నాగపూర్, జూలై 15: విదర్భ ప్రాంతంలో విద్యార్థులకు పూర్వం నుంచీ సమకూర్చబడుతున్న సౌకర్యాలను మహారాష్ట్ర ప్రభుత్వం తొలగించినందుకుగాను ఆ ప్రాంతంలోని దాదాపు 300 సెకండరీ పాఠశాలలలోని విద్యార్థులు నేడు తమ పాఠశాలలకు హాజరుకాలేదు. విదర్భ ప్రాంతంలో మొత్తం 450 సెకండరీ పాఠశాలలు వున్నాయి.

ఇప్పుడు ఈ హర్తాల్ విదర్భ విద్యార్థుల సౌకర్యాల సంఘం ఆధ్వర్యంలో జరుగుతోంది. అనేక పట్టణాలలో విద్యార్థులు వీధులవెంట వూరేగింపులు సాగించారు. ప్రభుత్వ చర్యను విమర్శిస్తూ, నినాదాలు చేశారు. తమకు ఇచ్చిన సౌకర్యాలను తొలగించవద్దని, పునరుద్ధరించవలసిందని కోరుతూ గూడా నినాదాలు చేశారు.

అమరావతి, నాగపూర్ మొదలైనచోట్ల విద్యార్థులు పాఠశాలలకుపోయి, తరగతులకు వచ్చిన విద్యార్థులను తమ ఈ ఉద్యమంలో చేరవలసిందిగా బలవంతంచేసి బయటకు లాక్కు వచ్చారు.

నాగపూర్‌లో ఈ విద్యార్థులు కొన్ని పాటశాలలపై రాళ్లు రువ్వారు. కాని పోలీసులు కల్పించుకొని, పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

విదర్భ ప్రాంతంలో 4—14 సంవత్సరాల మధ్య వయస్సుగల విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలు పూర్వం ఉండేవి. ఆమధ్య వాటిని రద్దు చేశారు. కొంత ఆందోళన జరిగిన మీదట ఆ సౌకర్యాలను పునరుద్ధరించారుగాని వయఃపరిమితులను మార్చారు. 6—14 సంవత్సరాల మధ్య వయస్సులుగల వారికే అవి లభ్యం అవుతాయన్నారు. అంతేగాక, 7 వ స్టాండర్డుకు వాటిని పరిమితం చేశారు. ఈ వయః పరిమితుల వారికి 8 వ స్టాండర్డు దాకా ఉచిత విద్యా సౌకర్యం ఉండేది. ఇప్పుడు ఇచ్చిన సౌకర్యం గూడా జీతానికి సంబంధించిందే. తక్కిన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం ఉపసంహరించివేసింది.

పాత కే. డి. పశ్చాత్తాపం

మద్రాస్, జూలై 16 : పదిహేడు సంవత్సరాల క్రితము పోలీసు కస్టడీనుంచి తప్పించుకున్న థామస్ రంగస్వామి ఉరఫ్ శామ్యుయల్ రాజన్ ఐచ్ఛికంగా పోలీసులకు స్వాధీన మయ్యాడు. దీనిపై ప్రస్తుతము చెల్లూరు మాజిస్ట్రేటుకోర్టులో పోలీసు కస్టడీనుండి తప్పించుకున్న నేరానికి కేసు పెట్టబడింది.

థామస్ రంగస్వామి వయస్సు 43 సంవత్సరాలు. దక్షిణాదివాడు. 1943 లో పూనాలో పని చేస్తూ ఉండగా ఒక నర్సును ప్రేమించాడు. వారికి భేదాభిప్రాయం వచ్చిన ఫలితముగా ఆ నర్సును హత్య చేశాడు. దానిమీద బొంబాయి హైకోర్టు 1943 నవంబరు 9న యావజ్జీవ ఖైదు శిక్ష విధించింది. మొదట్లో థామస్ రంగస్వామిని పూనా జైల్లో ఉంచారు. తరువాత రాజమండ్రికి మార్చారు. అక్కడనుంచి 1947 ఏప్రిల్ 21 వెల్లూరుకు తీసుకొని వెడుతూండగా కాట్పాడి స్టేషన్‌లో పోలీసు కస్టడీనుంచి తప్పించుకొని పోయినాడు.

తరువాత ఖరగ్‌పూర్‌వెళ్ళి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఉద్యోగము సంపాదించాడు. అక్కడ మరొక అమ్మాయిని పెళ్ళాడాడు. అయిదుగురు కుమార్తెలు కలిగారు.

కొద్దిరోజులక్రితము అతని మనస్సుమారి తప్పుచేసుకున్నట్లు తెలుస్తున్నది.

నిర్బంధపు పొదుపు : రైతులకు వర్తించరాదని రాష్ట్రాల అభ్యర్థన

ఉద్యోగులు సుప్రీంకోర్టుకు పోయేసూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, జూలై 16 : నిర్బంధపు పొదుపు పథకం నుంచి రైతులను మినహాయించవలసిందిగా వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలు కేంద్రప్రభుత్వాన్ని అర్థించినట్లు తెలియవస్తున్నది.

ఈవారం చివరి రోజులలో ఇక్కడ ముఖ్యమంత్రుల సమావేశం జరగబోతున్నది. అందులో గూడా వీరు కేంద్రాన్ని ఈ విషయమై ఒత్తిడి చేస్తారని, ఈ పథకంనుంచి రైతులకు మినహాయింపు అభించేట్లు చేయడానికి ప్రయత్నిస్తారని గూడా తెలియవస్తున్నది.

ఈ వ్యవహారంలో కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల దగ్గరనుంచి తాము ఈ నిర్బంధపు పొదుపు మొత్తాలను వసూలు చేయరాదని నిశ్చయించుకున్నట్లు గూడా కేంద్రానికి తెలియపరిచినట్లు.

కార్మికులకు గూడా ఈ పథకం అంటే ఇష్టంలేదు. ఇప్పుడు కార్మికులు, కర్షకులు గనుక ఈ పథకంనుంచి మినహాయింపును సాధించగల్గితే, రాబడి ఎన్ని కష్టనష్టాలు, ఇంకా ఇతర అల్ప ఉద్యోగస్తులు మాత్రమే మిగిలిపోతారు.

కాని, ఈ తరగతివారు గూడా తమ ప్రయత్నాలలో తాము ఉన్నట్లు తెలుస్తున్నది. ఇప్పుడు సుప్రీంకోర్టును తెలియజేసినట్లయితే, తీరు, ఈ పథకం రాజ్యాంగ ప్రకారం చెల్లదని, అక్కడ దరఖాస్తులు వేయవచ్చునని అభిజ్ఞులు చెబుతున్నారు.

లొంగాడనుకున్న గూఢచారి రష్యాలో వున్న వైనం

లండన్, జూలై 16 : 18నెలల క్రిందట బ్రిటన్‌లో రాజకీయ రక్షణనుకోరి ఆ ప్రభుత్వం ఆశ్రయాన్ని పొందిన సోవియట్ గూఢచారి శ్రీ అంటోనాల్—దోల్నిట్సిన్ రష్యాలో క్షేమంగా తమ విదేశాంగ శాఖలో పోయుగా, ఉద్యోగం చేసుకుంటున్నట్లు రష్యా నేడు ప్రకటించింది.

ఈమధ్య బ్రిటిష్ ప్రభుత్వం ఒకానొక లక్షణ్ గూఢచారి తమ ఆశ్రయాన్ని రక్షణను కోరినట్లు ప్రకటించింది. ఆ వెంటనే బ్రిటిష్ పత్రికలు ఆ గూఢచారి 18 నెలల క్రిందటే ఈ ఆశ్రయాన్ని కోరాడని, ఫెల్బీ—బర్జెస్—మాక్లీన్ వ్యవహారంతో ఇతనికి సంబంధం ఉన్నదని వ్రాశాయి. ఆ గూఢచారి పేరు అంటోనాల్—దోల్నిట్సిన్ అని, అందరికి తెలిసినా, ఈ విషయాన్ని గూర్చి రహస్యం ఎందుకో తెలియదని గూడా వ్రాశాయి.

భారత్ పాక్ వివాదంపై మెక్లాయ్ మధ్యవర్తిత్వం!

అమెరికా సూచించినట్లు 'న్యూస్‌వీక్' పత్రికకథనం

న్యూయార్కు, జూలై 16 :

కాశ్మీరునహా భారత-పాకిస్తాన్ల మధ్యగల తగాదాలన్నీ పరిష్కారం కావడానికి ప్రముఖ మధ్యవర్తి-బ్యాంకరు అయిన శ్రీ జాన్. జె. మెక్లాయ్ సేవలను స్వీకరించవలసిందిగా ఉభయ దేశాలకు అమెరికా ఒక సూచన చేసినట్లు న్యూస్‌వీక్ మ్యాగజైన్ నేడు వెల్లడించింది. ఈయన గొప్ప న్యాయవాది, చేజ్ మన్‌హాట్టన్ బ్యాంకు మాజీ అధ్యక్షుడు.

సరిహద్దుల్లో తిరిగి చైనా యుద్ధోన్మాదం

గాంగ్టోక్, జూలై 15 : భారత-చైనా సరిహద్దులో పెకింగ్ ప్రచారకులు తిరిగి "యుద్ధజ్వరాన్ని" ప్రకోపింపజేస్తున్నామని ఈ సరిహద్దులలో ఇప్పుడు చైనా నడిపిస్తున్న వ్యవహారం అంతా 1962 అక్టోబరు దండయాత్రకు ముందు నడిపించిన వ్యవహారంతో పోలిక కల్గివున్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

భారతు—చైనా సరిహద్దులలోనికేమి, సిక్కిం సరిహద్దులలోనికేమి సైన్యాలను, పెకింగ్ అధికారులు పూర్వం చేసినట్లే, చీకటిబాటున చేరవేస్తున్నారు. పగలు అక్కడ ఒక్క పురుగు కన్పించదు. ఏదో జరుగుతోందని తెలియదు. కాని సైన్యాలు మాత్రం కేలక స్థానాలలోనికి వచ్చివడుతున్నారు.

అంతేగాక, అగ్ర స్థానాలలోవున్న సైన్యాలకు, గస్తీ దళాలకు, వెనుకవున్న ప్రధాన కార్యాలయానికి "వైర్‌లెస్"లమీద వార్తలు గూడా ఉండవు. పూర్తి మౌనం ఇక్కడ పరిపాటిగా చేస్తున్నది. 1962 అక్టోబరుకు ముందు గూడా ఇట్లాగే జరిగింది. అందుకే చైనా ఈ వ్యవహారం అంతా అనుమానాస్పదంగావుంది.

దీనికితోడు చైనా ఇప్పుడు ఉత్తర సిక్కిం సరిహద్దులో పూర్వం వున్న సైన్యాలనుగాక, కొత్త సైన్యాలను తెచ్చి నిల్పింది. తాంగ్లింగ్, ట్రాక్సింగ్, కంత్సే మొదలైన ప్రాంతాలలోవున్న తన స్కంధావారాలను పటిష్టం చేసుకుంటోంది. "గిరు" వద్దవున్న సామాన్య సైనిక కార్యాలయాన్ని ఇప్పుడు డివిజనల్ కార్యాలయంగా మార్చింది.

ఇక చుంబీలోయలోవున్న కీలక ప్రాంతాలలోనికి కొత్తరకం చైనా సైన్యాలు వచ్చి పడుతున్నాయి. ఈ లోయలో ట్వాడంగ్, గాలింగ్, పీపీటాంగ్, అస్సాంలు చాలా ప్రధానమైన సైనిక కేంద్రాలు. ఇక్కడకు చైనా మెరుపు బలాలు అదే పనిగా వచ్చి చేరుతున్నట్లు తెలుస్తున్నది.

ధూమపాన ఆచారం

బిందులో ధూమపానం తగునా!



ధూమపానమునకు బహుకరించుటకు మంచి ఆహ్లాదకరమైనది

పనామా

మర్యాదైన బిందులయందు ధూమపానం ఈనాడు నిషేధం కాదు. ప్రతిష్ఠానమందును సిగరెట్ గాని, బీడీదెష్టాత్రగాని వుంచబడిన యడల మీరు నిరాటంకంగా ధూమపానం చేయవచ్చును. బీడీదెపాత్ర ఉంచబడనప్పుడున్ను, సిగరెట్లు అందరికీ పంచబడనప్పుడున్ను మీ స్వంత సిగరెట్ ముట్టించుకుండుట మంచి మర్యాద.

భారతదేశమందు లభ్ధి చిత్రశుద్ధులో గొప్ప పాలియ సం

సహజీవనానికి చక్కని నిదర్శనం

భారత-రష్యాల మైత్రి : కబీర్ ప్రశంస

న్యూఢిల్లీ, జూలై 15 : భారత—రష్యాల మైత్రి సహజీవనానికి చక్కని నిదర్శనమని కేంద్ర శాస్త్ర పరిశోధనాశాఖ మంత్రి శ్రీ హుమాయున్ కబీర్ నేడు ఒక ప్రకటనలో చెప్పారు. ఈ సహజీవన ప్రతిపాదికపైనే ఉభయులు నిర్మాణాలు రూపొందినవని, ఈ స్నేహం భరితంగా ఎవరూ తమతమ భావాలు మార్చుకోవనవసరం లేదని అన్నారు.

ENGINEERING DEGREES & DIPLOMAS

ఎక్కడింది కోర్సులలో విద్య నేర్చుకొనుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. A.M.I.E. (India) EXAMINATION COURSE సివిల్, మెకానికల్ & ఎలక్ట్రికల్ ఇంజనీరింగు. ఈ పరీక్ష బి.ఇ.డిగ్రీకి సమానము. ఈ కోర్సులో ప్రవేశమునకు కనీస అర్హత 10 వ స్టాండర్డు/ఎస్.ఎస్.ఎల్.సి. హైస్కూల్ సర్టిఫికెట్ చదివివుండవలెను.

(a) AUTOMOBILE ENGINEERING DIPLOMA COURSE A.M.I.M.I. (London)

(b) OVERSEER AND DRAFTSMAN COURSE (ANDHRA GOVERNMENT TECH. EXAMINATION)

పై రెండు కోర్సులకు ప్రవేశమునకైన కనీస అర్హతలు 10 వ స్టాండర్డు/ఎస్.ఎస్.ఎల్.సి. (కొన్ని మార్కులవలన మాత్రమే ఫెయిలు కనివారుకూడా దరఖాస్తు చేయుచున్నారు). ఉద్యోగములకు పూచీ కలదు.

సెక్రెటరీ, ఆంధ్రా సాంకేతిక ప్రిన్సిపాల్, ANDHRA INSTITUTE OF TECHNOLOGY, Himayatnagar (next to PostOffice) HYDERABAD—29. [illegible] 1/- [illegible]

సి. జి. బిందుమాధవ రావు,
బి. ఎస్సి., బి. ఇ., ఎ. ఎం. ఐ. ఇ (ఇండియా), ప్రిన్సిపాల్.

క్రీడారంగం

అథ్లెటిక్ శిక్షకుల పరీక్షలు

సత్యనారాయణకు అగ్రస్థానం: ఉత్తీర్ణులలో 8 మంది ఆంధ్రులు

న్యూఢిల్లీ, జూలై 15: భారత అమెచూర్ అథ్లెటిక్ ఫెడరేషన్, శిక్షకుల నిమిత్తం మే 25 నుంచి జూన్ 16 వరకు హైదరాబాద్‌వద్ద నిర్వహించిన పరీక్షలలో ఉత్తీర్ణులైనవారందరిలోను మదరాస్ ఆంధ్రులు శ్రీ బి. వి. సత్యనారాయణ అగ్రస్థానంలో నిలిచారు.

ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన 14 మందిలో మహిళా అభ్యర్థి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శ్రీమతి అన్‌వర్ అలీ ఒక్కరే.

ఈ క్రింది అభ్యర్థులు పరీక్షలో నెగ్గారు. ప్రతిభ ననుసరించి వరుసగా వీరు: బి. వి. సత్యనారాయణ (మదరాసు), యు. సి. సుధాకరరెడ్డి (ఆంధ్ర), శ్రీమతి యస్ అన్వర్ అలీ (ఆంధ్ర), కె. రంగారావు (ఆంధ్ర), జె. సి. జేమ్స్ (మదరాస్), తర్‌లోక్ సింగ్ (సర్వీసెస్), ఆర్. ఇ. భరుదరాజ్ (మదరాస్), యస్. రత్నవేలు (మదరాస్), యల్. జయశేఖరన్ (మదరాస్), ఆర్. యు. దీక్షిత్ (ఆంధ్ర), రతన్‌చంద్ (ఆంధ్ర), ఐ. రామాంజనేయరాజు (ఆంధ్ర), ఏ. వెంకటేశ్వర్లు (ఆంధ్ర), యస్. పాండురంగరావు (ఆంధ్ర).

ఆంధ్రా పోలీస్‌పై రోడ్ ట్రాన్స్‌పోర్ట్ గెలుపు

హైదరాబాద్, జూలై 15: ఇక్కడి పోలీస్ గ్రౌండ్‌వద్ద నిన్న జరిగిన 'ఏ' డివిజన్ క్రికెట్ లీగ్ ఛాంపియన్‌షిప్ పోటీలో రోడ్ ట్రాన్స్‌పోర్ట్ రిక్రియేషన్ క్లబ్, ఆంధ్రప్రదేశ్ పోలీస్ క్రికెట్ క్లబ్‌పై ఒక పరుగులో విజయం సాధించింది.

బాటింగులో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి వెడిన ఆజామ్, బౌలింగ్‌లో హైదరాబాద్ యూనియన్ క్రికెట్ క్లబ్ తాలూకు నసాకల్లాలు అద్భుత పాటవాన్ని ప్రదర్శించారు. ఆజామ్, 103 పరుగులుసాధించి, రైల్వే రిక్రియేషన్ క్లబ్‌పై రెండవ వికెట్టుకు అప్పాక్ (56) తో కలిసి 126 పరుగులు కూర్చారు. విశ్వవిద్యాలయ జట్టు ఎనిమిది వికెట్లతో మ్యాచ్ గెలిచింది. మారేడుపల్లి క్రికెట్ క్లబ్ తో ఆడిన మ్యాచ్‌లో నసాకల్లా అద్భుతమైన నైపుణ్యంతో 56 కు తొమ్మిది వికెట్లు స్వాధీనం చేసుకున్నారు.

చిట్టగాంగ్ జిల్లాలో వరదల బీభత్సం

200 మంది మృతి

ఢాక్కా, జూలై 15: చిట్టగాంగ్‌జిల్లాలో వరదల ఫలితంగా 200 మంది మరణించినట్లు, 25 లక్షలమంది నిరాశ్రయులైనట్లు గతరాత్రి ఇక్కడికి అందిన సమాచారాన్నిబట్టి తెలిసింది.

హోల్డా, సంగూ, కర్ణాఫలి నదులు పొంగి నట్లుతెలుసుకుని పరిసర ప్రాంతాలను జలమయం చేశాయి.

భారత వైమానిక దళాధిపతి ఏర్‌మార్షల్ శ్రీ ఏ. ఎం. ఇంజనీర్ నలినీకేతంగా రష్యాలో పది రోజులు పర్యటించి ఈ నెల 13 వ తేదీన ఢిల్లీకి తిరిగి వచ్చారు. ఇది పాలం విమానాశ్రయంలో వారు విమానంనుంచి దిగుతూ వుండగా తీసిన చిత్రం.

రాష్ట్రవార్తలు

ఆయుర్వేద ఔషధాలు

కేంద్ర ప్రతిపాదనలకు ఫార్మసీలసంఘం విముఖత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జూలై 14: ఆయుర్వేద ఔషధాలకు, మందుల కంట్రోల్ చట్టం నిబంధనలను వర్తింపచేయ ఉద్దేశించిన సవరణ ప్రతిపాదనలకు మారుగా ఆయుర్వేద ఔషధాల ఉత్పత్తిని క్రమబద్ధం చేయడానికి ప్రత్యేక శాసనం తీసుకురావాలని కేంద్రప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ అసోసియేటెడ్ ఆయుర్వేదిక్ ఫార్మసీస్ అయిదవ మహాసభ తీర్మానించింది.

ఈ సమావేశం శాసనసభ్యుడు డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు అధ్యక్షతను ఇక్కడ 'నాగార్జున భవనంలో మొన్న జరిగింది.

ఔషధచట్టం నిబంధనలను ఆయుర్వేదం, యునాని ఔషధాలకు కూడ వర్తింపచేయాలని కేంద్రప్రభుత్వం తలపెట్టిన సవరణబిల్లు వల్ల ఉత్పన్నమయే, సమస్యలనుచర్చించేందుకు ఈ సభను ఏర్పాటుచేశారు. రాజమండ్రి, తణుకు, తుని, గోపాలపురం, ఏలూరు,బందరు మున్నగు ప్రాంతాలనుంచి ప్రతినిధులువచ్చారు.

కార్యదర్శి శ్రీ డి. రాధాకృష్ణమూర్తి స్వాగతం చెప్పారు.

ఆయుర్వేద ఔషధాల ఉత్పత్తికి దేశంలోని వివిధ ప్రాంతాలలోను వేరు వేరు సూత్రాలను అనుసరిస్తున్నందున ప్రయోగశాలల పరీక్షలకు నిలువకపోవచ్చునని ఈ సమావేశం సూచించింది.

ఆయుర్వేద ఔషధాల ఉత్పత్తికి ప్రత్యేక బిల్లు అవసరమంటూ, చట్టాలవల్ల మాత్రమే క్రమ పద్ధతులను నిర్మూలించడం సాధ్యంకాదనీ, ఎవరికి వారు స్వచ్ఛందంగా సాంఘిక ధర్మంగా సక్రమపద్ధతులను అవలంబించాలనీ శ్రీ చలపతిరావు అన్నారు.

సభను పార్లమెంటు సభ్యుడు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు ప్రారంభిస్తూ ఆహార వస్తువులు, ఔషధాల కల్తీ, క్షమార్హంకాదనీ, దీనికి బాధ్యులయినవారిని శిక్షించడమే కాక వారి ఆస్తులను స్వాధీనపరచుకోవాలని సూచించారు.

ఆయుర్వేద బోర్డు అధ్యక్షుడు శ్రీ వై. సూర్యనారాణరావు మాట్లాడుతూ ఆయుర్వేద మందులకు ఔషధాల బిల్లును రూపొందించే ముందు ఆయుర్వేద ఔషధాల ఉత్పత్తిలో శాస్త్రీయ ప్రమాణాలను నిర్దేశించే సూత్రాలను వెలిసి సిద్ధంచేసికోవాలన్నారు.

శ్రీయుతులు జి. వి. భట్, కంభంమెట్టు విష్ణువర్ధనరావు, కవిరాజ మోహన్, శిష్టాల్ల సుబ్రహ్మణ్యశాస్త్రి, నోరి వెంకటేశ్వర శాస్త్రి కూడ మాట్లాడారు.

డాక్టర్ డి. ఎల్. నారాయణ తీర్మానాలు ప్రవేశపెట్టారు.

సంఘం అధ్యక్షుడు డాక్టర్ కె. వి. ఎస్. అవధాన్లు వందనసమర్పణ చేశారు.

ఉయ్యూరులో మంత్రి శ్రీ ఆలపాటికి సన్మానం

ఉయ్యూరు, జూలై 7: మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారు బందరు వెడుతున్న సందర్భంలో స్థానిక సి. యం. ఆసు వద్దనుంచి పంచాయతీ ఆఫీసువరకు బ్యాండు వాయిద్యాలతో ఊరేగిస్తూ తీసుకువచ్చారు. పంచాయతీ ఆఫీసులో తేనీటివిందు ఆనంతరం శ్రీ చెన్నుపాటి రామకోటయ్య (ఎం. ఎల్. ఎ.) అధ్యక్షతన సభ జరిగింది. లలిత కళాసమితి అధ్యక్షులు డాక్టరు కె. రంగారావు, కార్యదర్శి శ్రీ శివరావు, మన్నె పంచాయతీ అధ్యక్షులు శ్రీ వి. రామారావు ప్రభృతులు మంత్రికి పుష్పమాలలు సమర్పించి, సన్మానించారు.

చిత్తూరు బస్సు స్టాండు

ప్రయాణికులకు సౌకర్యాలు

చిత్తూరు, జూలై 15: స్థానిక బస్సు స్టాండులో ప్రయాణీకులకు తాత్కాలికంగా వసతులు కల్పించుటకు చిత్తూరు పురపాలక సంఘంవారు తీర్మానించి, 4 షెడ్లను నిర్మించారు; 4 కొళాయిలనుకూడా వేయించారు. 3 విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయుటకుకూడ పురపాలకసంఘం గత బుధవారం తీర్మానించింది.

బస్సు స్టాండులో ప్రయాణీకులకు వసతులు కల్పించాలనే ఉద్దేశముతో, స్టాండు జాగాను తమకు అప్పగించవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ చిత్తూరు పురపాలక సంఘం తీర్మానాలు చేసింది. కాని ఇంతవరకు ప్రభుత్వంనుండి ఈ విషయమై ఎట్టి ఉత్తర్వు రాలేదు. ప్రభుత్వ అంగీకారానికై పురపాలకసంఘం ఎదురు చూస్తున్నారు.

(స్వ. వి.)

రైతుల అవసరాలు తీర్చ ప్రయత్నించాలి

సమితులకు శ్రీకాకుళం కలెక్టరు సలహా

(స్వకీయ విలేఖరి)

శ్రీకాకుళం, జూలై 15: గ్రామాలకు సంబంధించిన వ్యవసాయోత్పత్తి వనరులికలు ఆచరణసాధ్యములైనవిగావుండాలి. స్థానికవనర్లు ప్రతిపదికగా అవి రూపొందించబడాలి. ఈప్రణాళికలు కాగితాలమీది ప్రణాళికలు మాత్రమే అయితే మనలిమనమే మోసగించుకున్నట్లుఅవుతుంది, అని శ్రీకాకుళంజిల్లా కలెక్టరు శ్రీ ఎన్. కె. మురళీధరరావు నిన్న ఇక్కడ జిల్లా పరిషత్‌లో జిల్లాసమన్వయసంఘ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ చెప్పారు.

కలెక్టరు ఇంకా యిలా అన్నారు: కాగితాల మీద ప్రణాళికలు తయారుచేయబడినంత మాత్రాన ఆహారోత్పత్తి జరుగదు. రైతుల అవసరాలను తీర్చేందుకు పంచాయతీసమితులు నిజాయితీతో ప్రయత్నించడం అవసరం. వ్యవసాయ విస్తరణాధికారులు విలేజ్ లెవల్ వర్కర్ల నివేదికలను పరిశీలించి, ఆ నివేదికలు వాస్తవములా అన్న సంగతిని తెల్సుకోవాలి. ఖరీఫ్‌పంట పుష్కలం ఈ విడాదీ విజయవంతమయ్యేందుకు బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు సత్యేకశ్రద్ధ చూపాలి. రెడ్‌క్రాస్, గిల్డ్‌లఫ్ సర్వీస్,యూత్ లీగ్‌లాంటి సంఘసేవాసంస్థల పునరుద్ధరణ పట్ల శ్రద్ధ వహించాలి.

జిల్లా సమన్వయ సంఘము అభివృద్ధిని సమీక్షించడము మాత్రమేగాకుండా, మంచి ఫలితాల సాధించేందుకు వివిధశాఖల మధ్య సమన్వయ కార్యకలాపాలలో ఆలస్యము జరుగకుండా చూచేందుకు, అందుకున్న ఆటంకాలను తొలగించేందుకు మార్గాలను అన్వేషించాలి."

జిల్లా వ్యవసాయశాఖాధికారి శ్రీ బి. పిచ్చయ్య ఖరీఫ్‌పంట ఉద్యమం ప్రధానాంశాలను వివరించారు. ఉత్తమములుగా ఎన్నికైన విలేజి లెవెల్‌వర్కర్లు శ్రీ జి.వి. భాస్కరరావు, శ్రీ ఏ. భాస్కరరావుగార్లకు కలెక్టరు బహుమతులు పంచారు.

కృష్ణాజిల్లా కాంగ్రెసు తాత్కాలిక అధ్యక్షులుగా శ్రీ మరుపిళ్ల చిట్టి

బందరు జూలై 14: కృష్ణాజిల్లా కాంగ్రెసు కార్యాలయానికి నిన్న వచ్చిన వార్త అప్పగించి చేసుకున్న శ్రీ మరుపిళ్ల చిట్టి నిన్న సాయంత్రమే తిరిగి విజయవాడకు వెళ్లిపోయారు. వీరు తమతో ఈ జిల్లాకు చెందిన ప్రాథమిక సభ్యుల జాబితా తీసుకు వెళ్లారని, లెఖ్ఖలు చూడగా టెలిఫోను బిల్లులతో సహా రు 1500 లు బాకీలు జిల్లా కాంగ్రెసు చెల్లించవలసి వున్నట్లు తేలినటులెలుస్తున్నది.

శ్రీ చిట్టిని హైకమాండు జిల్లా అధ్యక్షులుగా నియమించిన వార్త సరికాదని, ఉపాధ్యక్షులు గనుక అధ్యక్షునిగా మాత్రమే వచ్చి రికార్డులు గైరా స్వాధీనపరుచుకున్నట్లు కాంగ్రెసు ప్రముఖు లొకరు చెప్పారు.

స్వాధీనానంతరం, ఆఫీసు వ్యవహారాలు నిధికి ఎక్కకుండా మూడాల్సిందిగా ఆఫీసు సిబ్బందిని హెచ్చరించారని కూడా తెలుస్తున్నది.

ఏలూరు హైస్కూలులో 5 వ ఫారం ప్రారంభం

ఏలూరు, జూలై 13: కర్నూలుజిల్లా ఆలూరుతాలూకా ఏలూరు గ్రామంలోని పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతికి ఇటీవల పాఠశాల కమిటీ అధ్యక్షుడు శ్రీ జోహరాపురం పెద్ద ఆంజనయ్య ఫారం ప్రారంభోత్సవం చేశారు. స్కూలుకమిటీ కార్యదర్శి శ్రీ వై. నంజీరావు జ్యోతి వెలిగించి సరస్వతీపూజ చేశారు. శ్రీ వై. శ్యామారావు వందనసమర్పణ చేశారు.

దెస్సాంగ్-లావద్ద చైనా స్థావరం అదృశ్యం

న్యూఢిల్లీ, జూలై 12: కారకోరం—క్యారవాన్ రోడ్డుపై దెస్సాంగ్—లా సమీపాన చైనా సైన్యపు స్థావరం అదృశ్యమైందని భారత ప్రభుత్వానికి వార్త అందింది. విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడు మాట్లాడుతూ బహుశః అది సంచార కేంద్రం అయి ఉంటుందని, ఉపసంహరించుకుని ఉండవచ్చునని చెప్పారు.

దేశపటంలో హద్దులు నిర్ణయించడంలో భారత గస్తీ సైనికుడు పొరపాటు చేశాడన్న విదేశీ పత్రికావార్తలు ప్రస్తావించగా అందుకు ఆధారం లేదన్నారు. ఈ స్థావరం తమ ఆధీనం క్రిందికి అవతల భారత ప్రాంతంలో కలదని చైనావారే అంగీకరించినట్లు వెల్లడించారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ: 7; మ: 1.50; సా: 7; ఆంగ్లంలో వార్తలు: ఉ: 8; మ: 1.30; సా: 6; రా: 9.]

గురువారం, జూలై 18

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ కార్యక్రమం వీణ: 6-45 భక్తిరంజని (విజయవాడనుండి రిలే) 6-55 సూక్తి ముక్తావళి 7-15 ప్రసూతాంశం 7-20 సంగీత శిక్షణ 7-30 లలిత సంగీతం: ఎమ్. చిత్తరంజన్ 7-4[illegible] పురందర వెంకటస్వామినాయుడు: వయొలిన్ [illegible]-15 విజయవాడనుంచి 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలకు (విజయవాడనుండి రిలే) 12-10 పాఠశాలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 స్త్రీలకు (ఉర్దూ) 1-30 వీణా వాద్యచిత్రం 1-40 హిం. వా. 2-00 బి వరకు 2-10ఉ. వా. 2-20 బి వరకు 2-30 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-20 చహల్ పహల్ ఉర్దూలో కార్యక్రమం 7-15 మరాఠీ శ్రోతలకు 7-30 బి వరకు 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్‌నుండి రిలే) 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-40 వీణా సంగీతం 8-45 సితార్ 8-55 నేటి విశేషం 9-15 ఉ. వా. 9-30 అఖిలభారత నాటకకార్యక్రమం 10-35 వసారసమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వరకు 7-45 ప్రసార సమాప్తి.

(49.02 మీటర్లు)

8-00 ఎ వరకు 9-00 ప్రసార సమాప్తి.

(42.02 మీటర్లు)

మ॥ 11-40 ఎ వరకు 12-10 వేణువు వీణ: నిలయ విద్యాంసులు 12-30 ఎ వరకు 1-00 గానామృతం 1-30 ఎ వరకు 2-00 వాతావరణ సూచన, వేణువు వీణ: నిలయ విద్యాంసులు 2-30 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వరకు 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 పుస్తకసమీక్ష వార్తకవి గాయత్రి 7-45 ఎ వరకు 9-15 భారతదేశం చైనాభూతం 9-25 విరామ సంగీతం 9-30 ఎ వరకు 10-35 ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-45 భక్తిరంజని: దీక్షితదాస్ కృతులు 6-55 సూక్తి ముక్తావళి 7-15 నేటి విశేషం 7-20 చతురంగం కదంబ కార్యక్రమం 7-30 పల్లవి కృష్ణమూర్తి 8-15 దేశభక్తి గీతాలు 8-30 వెలది సుబ్బారావు: వేణువు 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానము 11-40 మాధ్యమిక పాఠశాలలకు 12-10 భారతదేశం: చైనాభూతం రూపకం 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్‌నుండి రిలే) 1-00 వెలది సుబ్బారావు: వేణువు 1-30 ఫిల్మ్‌సంగీతం 1-40 హిం. వా. 2-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ప్రసంగము (హైదరాబాద్ నుండి రిలే) 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్‌నుండి రిలే) 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-40 లలిత సంగీతం 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 భారతదేశం: చైనాభూతం 9-30 అఖిలభారత నాటక కార్యక్రమం (ఢిల్లీనుండి రిలే) 10-35 వాతావరణ సూచన జనగణమన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుది ప్యాడల్‌గో 7-00 ఆరుల్‌వాక్కు 7-05 వాద్యగోష్ఠి 7-10నేటి కార్యక్రమ వివరణ (తమిళం) 7-15 త. వా. 7-30 ఆర్. ఎస్. గోపాలకృష్ణన్: నయొలిన్ 8-00 మధురగీతం 8-15 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలలకు 1-00 మహిళామండలి స్త్రీల కార్యక్రమం 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 వాతావరణ సూచన గీతమంజరి 2-00 త. వా. 2-10 ఉన్నతపాఠశాలకు 2-40 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 కె. ఎ. స్వామినాథన్: వాద్యస్వరం 6-05 ప్రాంతీయ శ్రేయిదిగళ్ 6-15 శ్రేయిది కురిప్పుగళ్ 6-20 గ్రామస్థులకు (తమిళం) 7-00 శ్రేయిది విళక్కం వార్తా సమీక్ష (తమిళం) 7-15 త. వా. 7-30 వానోలిమ్రవం 7-40 పాడి వయుగుహం 7-50 కావ్యకట్టి చిత్రం సీరియల్ స్కెచ్ (తమిళం) 8-10 గీత మంజరి 8-30 రేడియో వార్తావళి 8-40 వాద్యసంగీతం 9-00 ఎస్. రంగమణి 9-30 అఖిలభారత నాటక కార్యక్రమం 10-30 వాతావరణ సూచన ప్రసారసమాప్తి, జనగణమన.

మద్రాస్ (బి)

(211.3, 60.98 మీ.)

ఉ॥ 6-45 మద్రాస్‌ఎ వరకు 7-15 సంగీత మంజరి 7-30 ఎ వరకు 8-15 ప్రసార సమాప్తి.

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమము 12-30 ఎ వరకు 1-00 కదంబం 1-40 గీతమంజరి 2-00 మధురగీతం 2-10ఎ వరకు 2-40 ప్రసారసమాప్తి.

(211.3, 60.98 మీ.)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వరకు 6-20 వాతావరణ సూచన, వాణిజ్య వార్తలు (ఆంగ్లం) 6-30 కార్యక్రమవివరణ (తమిళం) 6-35 ఆర్. ఎస్. గోపాలకృష్ణన్ 7-15 వీణ: నిలయవిద్వాంసుడు 7-30 ఎస్. రంగమణి 7-40 రాగం, తానం, పల్లవి (తిరుచ్చినుండి రిలే) 8-30 [illegible] పాటలు 8-55 నేటి ముఖ్యాంశాలు 9-00 అఖిలభారత నాటక కార్యక్రమము 10-35 ప్రసారసమాప్తి, జనగణమన.

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, జూలై 16:

శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్, హైదరాబాదు.

1. సన్నబియ్యం	76/80
2. దొడ్డుబియ్యం	64/70
3. అక్కుల్సోలబియ్యం	50/53
4. నంబరు 19 బియ్యం	53/58
5. గొట్టబియ్యం	52/[illegible]8
6. నెం. 24 బియ్యం	40/56
7. ఎస్. కె. కే బియ్యం	
8. కుసుమ బియ్యం	
9. కె. 12 బియ్యం	64/66
10. ఢిల్లీ బోగాలు బియ్యం	
11. తల్లి జొన్నలు	42/45
12. దాష్టి జొన్నలు	30/36
13. పచ్చ జొన్నలు	35/36.50
14. పసుపు	140/144
15. కందులు	62/67.50
16. ఎర్ర కందులు	55/60
17. పెసలు	40/45
18. మినుములు	50/67
19. శనగలు	
20. శనగలు	47.50/49
21. ఉలవలు	30/31
22. బెల్లము	90/95
23. మిరప	200/285
24. చింతపండు	40/70
25. ఉల్లిగడ్డ	20/23
26. గోధుమలు	52/70
27. ఎర్ర గోధుమలు	
28. బతి గోధుమలు	53/55
29. కుసుమలు	45,75/47.50
30. నువ్వులు	80/100
31. ఇలాతి ఎలుకు చిన్నవి	75/82
32. ఇలాతి పప్పు పెద్దది	105/107
33. ఆముదాలు	57/59
34. పత్తి గింజలు	34/36
35. నూనె	17.87
36. పెద్ద కందిపప్పు	87/89
37. చిన్న కందిపప్పు	75/79
38. పెసరపప్పు	90/96
39. శనగ పప్పు	58/60
40. ఎర శనగ పప్పు	53.50/58
41. మినపప్పు	74/75
42. పంచ పప్పు	51/52
43. ధనియాలు	58/70
44. ఇలాతికాయలు	55.00

వెండి మార్కెట్

హైదరాబాదు, జూలై 16: సుప్రసిద్ధ రాఘవులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, పిడ్డి మూంబర్‌బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 43080.

1. వెండి 1 కిలోగ్రాము రు. 225.00
2. ,, 10 గ్రాములు రు. 2.30

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, జూలై 16:

వెండి 1 కిలోగ్రాం	రు 232.00
వెండి (చిల్లరధర) 10 గ్రా.	రు 2.35

వేరుశెనగ నూనె

మద్రాసు కిడ్డంగివద్ద చిల్లరగా

(100 కిలోగ్రాములు) రెడి	రు. 181.00

వేరుశెనగపిండి

(72 కిలో గ్రాముల బస్తా)	29-00

ఆముదం

(100 కిలోగ్రాం)

తిరువత్తూరు	రు. 148.00

వేరుశనగకాయలు

(మేలురకం పంట 80 కిలోబస్తా)

బోల్డు	78—00
సుపీరియర్	77-00
ఎండాకాలపు పంట	75—00

ఖొబ్బరినూనె

(16.5 కిలోగ్రాం)

స్టీలన్ యం. యస్.	రు. 48—50
ఆరోన్	రు. 47—50
రాజ	రు. 47—50

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్కు, జూలై 15 అక్టోబరు డెలివరీ నిమిత్తం ధరలు ఇలా వున్నవి.

బరువు ప్రారంభం ధర	32.90
ముగింపు ధర	32.95

కలకత్తాలో నిరాహార దీక్ష

కలకత్తా, జూలై 14: రాష్ట్రప్రభుత్వం ఆహార విధానంలో మార్పుకోసం ఫార్వర్డ్ బ్లాక్ ఆర్. ఎస్. పి. ఆర్. సి. పి. ఐ, బోల్షివిక్ పార్టీలకు చెందిన 8 మంది ప్రధాననాయకులు నేటి సాయంత్రం నిరాహారదీక్ష మొదలు పెట్టారు.

ఈ నిరాహారదీక్ష వహించిన వారిలో శ్రీ నలినీగుహ, శ్రీ మఖాన్‌పాల్, శ్రీ బిమల సంద ముఖర్జీ ప్రభృతులు వున్నారు.

మద్రాసు వార్తలు

భారత్ రక్షణ చట్టంపై రిట్లు

హైకోర్టులో విచారణ 22 కు వాయిదా

మద్రాస్, జూలై 15: 1962 సంవత్సరపు భారత్ రక్షణ చట్టము చెల్లదంటూ వచ్చిన ఒకజట్టు హెబియస్ కార్పస్ దరఖాస్తులను నేడు హైకోర్టులో న్యా॥ శ్రీ అనంతనారాయణ్, శ్రీ పి. రామకృష్ణన్ దాఖలు చేసుకున్నారు.

తమను విడుదల చేయవలసిందిగా పుత్తర్వు ఇప్పించగోరుతూ నిర్బంధంలోవున్న తొమ్మిది మంది కమ్యూనిస్టులు హైకోర్టుకు ఈ దరఖాస్తులను పెట్టుకున్నారు.

అర్జీదారులలో శ్రీయుతులు యం. ఆర్. వెంకట్రామన్, ఎ. బాలసుబ్రహ్మణ్యన్, పి. రామమూర్తి, వి. పి. వింతస్, యస్. శంకరయ్య, యం. కల్యాణసుందరం, ఆర్. ఉమానాథ్, కె. రమణి, కె. నారాయణన్ వున్నారు.

డిటెన్యూల తరఫున భారత్ రక్షణచట్టం రాజ్యాంగ సూత్రాలు 14, 22 కు విరుద్ధమని శ్రీ మోహన్‌కుమారమంగళం వాదించారు.

దరఖాస్తులను దాఖలుచేసుకొని న్యాయమూర్తులు విచారణను జూలై 22 కు వాయిదా వేశారు.

హిందీ వ్యతిరేకత

మద్రాస్, జూలై 15: ద్రవిడ మున్నేట్ర కజగం వారి హిందీ వ్యతిరేక ఉద్యమం ఉపసంఘం సమావేశమై మూడునెలలవరకు జరుగవలసిన కార్యక్రమమును ఖరారు చేశారు. తంజావూరు, సేలం, తిరునెల్వేలి మద్రాస్‌లో ప్రాంతీయ మహానభలు జరపాలని, సెప్టెంబరులో హిందీ వ్యతిరేక సప్తాహం నిర్వహించాలని నిశ్చయించారు. జిల్లాల్లో తిరిగి వాలంటీర్లను చేర్చుటకు ఒక ఉప సంఘాన్ని జిల్లాలకు పంపనున్నారు. అక్టోబరు 3 న ఈ ఉపసంఘం నివేదికను సమర్పిస్తారు.

బస్సుల్లో ఆడవాళ్ల సీట్లు

మద్రాస్, జూలై 15: బస్సులలో ఆడవాళ్లకోసము ప్రత్యేకించిన స్థానాల్లో ఖాళీగా వుంటే పురుషులు కూర్చోవచ్చని స్టేట్ ట్రాన్స్‌పోర్టు డైరెక్టరు తెలియజేశారు.

రాంజీ ట్రాఫీ జట్లకు రైల్వే కన్‌సెషన్లు

బొంబాయి, జూలై 15: క్రీడాకారుల జట్లకు అనుమతిస్తున్న రైల్వే ప్రయాణ సదుపాయాలను (తగ్గింపు టిక్కెట్లు) రంజీ ట్రాఫీ టూర్నమెంటుకు గూడా యివ్వవచ్చునని కాబట్టి యీ దఫాలో రంజీ ట్రాఫీ కార్యక్రమాన్ని రద్దుచేసే ఉద్దేశ్యం లేదనీ భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డుద్వారా తెలియవచ్చింది.

స్విస్ టెన్నిస్ పోటీలో కృష్ణన్ గెలుపు

గొస్టాడ్: స్విట్జర్లాండ్, జూలై 15:—నేటిక్కడ ప్రారంభమైన స్విస్ హార్డ్‌కోర్టు లాన్‌టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పురుషుల సింగిల్స్ పోటీల్లో భారత ఆగ్నేయ ఆటగాడు రామనాథన్ కృష్ణన్, ఆస్ట్రేలియాకుచెందిన పి. కెండాల్‌ను 6-0, 6-3 గేములతో ఓడించి రెండవ పరుగులో ప్రవేశించాడు.

వి.పి.హాలు పునర్నిర్మాణం

మద్రాస్, జూలై 15:—ఎక్కోరి యా పబ్లిక్ హాలును త్వరలో పునర్నిర్మాణం చేయనున్నారు. ఈ హాలు 1888 లో టౌను హాలుగా రు 1,82,000 లతో నిర్మించబడింది. ఇందులో చాలా భాగము ఖర్చును అప్పటి విజయనగరం మహారాజా భరించారు. కొంత సొమ్ము ప్రజలనుండి విరాళాలుగా సేకరించారు. ధర్మకర్తల మండలి సమావేశమై మొదటి అంతస్తును సినిమా ప్రదర్శనశాల ఏర్పాటు దీర్ఘకాల కౌలుకు ఇవ్వాలని నిశ్చయించారు. ప్రక్కనవున్న స్థలమును ఫలహారశాలకు, బహిరంగ రంగస్థలం ఏర్పాటుకు కౌలుకు ఇవ్వదలచారు. ప్రస్తుతము క్రింద భాగములో చెన్నపురి ఆంధ్ర మహాసభ వారు అద్దెకు వుంటున్నారు. ఈ భాగము కూడా ధర్మకర్తల ఆధీనములోనే వుంది.

అరెస్టులు

మద్రాస్, జూలై 15: నిన్న రాత్రి పోలీసులు నగరం వివిధ ప్రాంతాలలో తిరిగి అనుమానం కలిగే పరిస్థితులలో కనిపించిన 212 మందిని అరెస్టు చేశారు. అందరిని కస్టడీలో వుంచారు.

చతుర్థప్రణాళికలో కూడా దేశంలో విద్యుత్ కొఱత

సర్వేసంఘం హెచ్చరిక: మరికొన్ని ధర్మల్ కేంద్రాల ఏర్పాటుకు అలగేశన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూలై 15: వచ్చే ప్రణాళికా వ్యవధిలో కూడా దేశంలో చాలా ప్రాంతాలలో విద్యుత్ కొఱత కొనసాగుతుందని, ఆ కొఱత తూర్పుకనుమలు, తూర్పు హిమాలయా ప్రాంతాలలో మరీ ఎక్కువగా ఉంటుందని విద్యుత్ వ్యవహారాల పరిశీలనా సంఘం హెచ్చరించింది.

సంఘం రచించిన ముసాయిదా నివేదికలో ఈవిషయం వెల్లడయ్యింది. సంఘం ఇటీవల 4 రోజులపాటు సమావేశమవుతున్నది. ఈసమావేశంలో ముసాయిదా నివేదికను ఖాయపరుస్తున్నారు.

సమావేశానికి కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తిశాఖల మంత్రి, శ్రీ ఓ. వి. అలగేశన్ ప్రారంభోత్సవం చేశారు.

చతుర్థ ప్రణాళికకు ఈ ఏడాది విద్యుత్ పథకాలను మంజూరుచేసే విషయాన్ని పరిశీలించవలసిందిగా ముసాయిదా ప్రభుత్వాన్ని కోరింది.

ఈ సిఫార్సు వచ్చిందని డిటాచ్ మంత్రిత్వశాఖ ఇంతకుముందే 5 లక్ష కి. వా. కు పైగా విద్యుచ్ఛక్తి ఉత్పత్తిచేసే పథకాలను మంజూరుచేసింది. వచ్చే 2 వ

స్వశక్తితో నడిచే కొత్త ఎలెక్ట్రిక్ రైలు

ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీవద్ద శ్రీ రామస్వామిచే ప్రారంభోత్సవం

మూడవ ప్రణాళికా పథకాల వివరణ

మద రాసు, జులై 16: మూడవ ప్రణాళికా కాలంలో 1920 కిలోమీటర్ల కొత్త మార్గాలు వేయటానికి, 3928 కిలోమీటర్లను జంటమార్గం చేయటానికి, 12 వేల కిలోమీటర్ల మార్గాన్ని పూర్తిగా కొత్తదిగా చేయటానికి, 2498 కిలోమీటర్లను విద్యుదీకరణ చేయటానికి, యింకా వారణాసిలో డీసెల్ ఇంజన్ల కర్మాగారాన్ని చిత్తరంజన్ రైలింజన్ల కర్మాగారంలో సున్నితమైన రైల్వేపనిముట్ల తయారీకి ఒక ఉక్కుఫౌండ్రిని నెలకొల్పటానికి, రైల్వేశాఖ నిర్ణయించిందని రైల్వేల ఉపమంత్రి శ్రీ యస్. వి. రామస్వామి తెలియజేశారు.

తాంబరంనుంచి విల్లుపురానికి విద్యుదీకరణను విస్తరింప జేయటం 1964 ఆఖరుకు పూర్తి అవుతుందనీ, ఎగ్మూర్, తాంబరం మార్గాన్ని డైరెక్ట్ కరెంటు (డి. సి.) నుంచి ఆల్టర్నేట్ కరెంటుకు (ఎ. సి) మార్చటం 1965 మార్చినాటికి పూర్తి కాగలదని భారత దేశంలో ప్రప్రథమంగా పెరంబూర్ ఇంటెగ్రల్ కోచ్‌ఫ్యాక్టరీవద్ద తయారు చేయబడిన తొలి ఇ. యం. యు. కోచికి ప్రారంభోత్సవం జరుపుతూ మంత్రి తెలిపారు. సమగ్రము, స్వయంపోషకము అయిన నాలుగు పెట్టెల ఎలెక్ట్రిక్ రైలుకోచ్‌ఫ్యాక్టరీనుంచి తయారు కావటం యిదే ఆరంభం. సిగ్నల్ ఫేజ్ విద్యుత్ వ్యవస్థలో 25 కిలోవోల్టుల ఏ. సి. 50 సైకిల్స్‌మీద నడపటానికి అనువుగా యిది రూపొందించబడ్డది.

మూడవ ప్రణాళికా కాలంలో 2090 రైలింజన్లు, 8608 రైలు పెట్టెలు, రైలు కార్లు, ఎలెక్ట్రిక్ యూనిట్లు, 150 రవాణా కార్లు సేకరించటానికి ఉద్దేశిస్తున్నట్లు ఉపమంత్రి చెప్పారు. విద్యుదీకరణ పథకంలో ప్రధాన మార్గాన్ని (మెయిన్ లైన్) ఉత్తరరైల్వేలోని కాన్పూర్‌వరకు విస్తరింపబడుతున్నదన్నారు. బొంబాయి సబర్బన్ సెక్షన్‌లో 'డి.సి.'ని 'ఏ.సి'గా మార్చే ఉద్దేశ్యమేదీ యిప్పుడు లేదనీ, కలకత్తాలో సబర్బన్ సెక్షన్‌ను పూర్తిగా 'ఏ.సి'కి మార్చే కార్యక్రమం 1965 డిశంబర్‌నాటికి పూర్తి అవుతుందనీ గూడా శ్రీ రామస్వామి చెప్పారు. మోటారు, కోచీలతో సహా ఇయు. యు. కోచీలు 628 దాకా కావలసి ఉంటుందంటూ యిని ఇంటెగ్రల్ కోచ్‌ఫ్యాక్టరీవద్దనే తయారవుతూ యున్నారు. ఇదివరకే తయారుచేయబడిన 10 ట్రెయిలర్ కోచీలు కలకత్తాప్రాంతంలో పరీక్షింపబడుతున్నాయన్నారు. "ఇంకో 54 దాకా తయారవుతున్నాయి. ఒకే మాదిరికి చెందిన నాలుగు మోటారుకోచీలను కోచ్‌ఫ్యాక్టరీ ముందు తయారుచేస్తుంది" అన్నారు.

బస్సెస్ (ట్రాక్షన్ మోటార్స్) సహాయంతో తయారైన మొదటి కోచీకి రైల్వే ఉపమంత్రి ప్రారంభోత్సవంచేశారు.

రెండవ మోటారు కొద్దిమాసాల్లో తయారవుతుంది. త్వరలో రెండు ఇంగ్లీష్ ట్రాక్షన్ మోటార్లు చేరుకుంటాయి. ఇకమీదట యిదే విధమైన మోటార్లను భోపాల్‌లో తయారు చేస్తారు.

దక్షిణ రైల్వేకు సంబంధించినంతవరకు ఇంగ్లండు తరహాకు చెందిన మూడు పెట్టెల ఏ 24 సెట్లు, నాలుగు పెట్టెల ఇటాలియన్ బోడాలు ఆరు సెట్లు ఉన్నాయని శ్రీ రామస్వామి తెలియజేశారు. ఇప్పుడు అదనంగా ఏర్పడ్డ రద్దీని తగ్గించేందుకు, కోచ్ ఫ్యాక్టరీలో తయారయ్యే 19 నాలుగు పెట్టెల యూనిట్లను కొత్తగా ప్రవేశపెట్టబోతున్నట్లు ఆయన చెప్పారు.

ఈ కోచి నిర్మాణంలో పని చేసిన వారందరినీ రైల్వే ఉపమంత్రి అభినందించారు.

ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ శ్రీ యం. ఏ. రావు ప్రారంభంలో ఉపమంత్రికి, తదితర అతిథులకు స్వాగతం చెప్పుతూ యీ కొత్త మోటారు కోచి నమూనా, కోచ్‌ఫ్యాక్టరీలోనే రూపొందించబడి తయారు చేయబడ్డదని వెల్లడించారు. ఈ మోటారు కోచిలోను మామూలు ట్రెయిలర్ కోచిలోను 214 మూడవతరగతి ప్రయాణీకులకు సరిపడే వసతి ఉందన్నారు. డ్రైవరు పెట్టెలో 26 గురు మొదటితరగతి ప్రయాణీకులు 76 గురు మూడవతరగతి ప్రయాణీకులకు వసతి ఏర్పాటైంది. ఈ ఏ. సి. ఇంజన్‌ను క్రమంగా తొలగించి దానిస్థానంలో స్వయంగా నడవగల మోటారు కోచీలను ప్రవేశపెడతారు. వీటిని కోచ్ ఫ్యాక్టరీలోనే తయారుచేస్తారు.

కోచ్‌ఫ్యాక్టరీలో ప్రముఖ విజయాలు సాధించిన ఉద్యోగులు వారు ఉపమంత్రికి పరిచయం చేయబడ్డారు.

ఈ సందర్భంలో కోచ్‌ఫ్యాక్టరీ ఆవరణను, రంగురంగుల బల్బులతో దక్కగా అలంకరించారు.

దక్షిణ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ హెచ్. డి. సింగ్‌గూడా యీ ఉత్సవానికి హాజరైనారు.

జనరల్ మేనేజర్ శ్రీ రావు, ఉపమంత్రి పత్రికా ప్రతినిధులకు యీ కొత్త మోటారు కోచిలోకి తీసికొనివెళ్లి అందులోని వివిధభాగాలను చూపించారు.

ఢిల్లీలో జరిగిన భారత కార్మికమహాసభకు కేంద్ర కార్మికమంత్రి శ్రీ గుల్జారిలాల్ నందా అధ్యక్షత వహించారు. ఈచిత్రంలో ఎడమవైపునుంచి రెండవవారు ఆంధ్రప్రదేశ్ లేబర్ కమీషనర్ శ్రీ ఇ. వి. రాంరెడ్డి.

అణ్వస్త్రపరీక్షలపై పరిమిత నిషేధం సాధ్యంకాగల సావకాశం

మాస్కోలో అమెరికా, బ్రిటన్, రష్యాల తొలిరోజు చర్చలు

మాస్కో, జులై 16:

అణ్వాయుధ పాటవ పరీక్షలపై పరిమిత నిషేధం సందర్భంలో సమాధానం కుదిరే సావకాశం సమధికంగా కనిపిస్తున్నదని రష్యా, బ్రిటన్, అమెరికా ప్రతినిధుల తొలిరోజు సమాలోచనల అనంతరం పాశ్చాత్య పరిశీలకులు భావిస్తున్నారు.

నాటో వార్సా రాజ్యకూటాల మధ్య నిరాక్రమణ సంధిగురించి ఈ నెలారంభంలో శ్రీ కృశ్చేవ్ చేసిన సూచన, రష్యా పరిమిత ఒప్పందాన్ని అంగీకరించేందుకు ఒక షరతువంటిదికాదని రష్యన్ ఉద్యోగులే సూచించినట్లు తూర్పు యూరప్ దౌత్య వర్గాలవారు అన్నారు.

సమాలోచనలు నిన్న క్రెమ్లిన్‌లో శ్రీ కృశ్చేవ్ కచేరీకి ప్రక్కనవున్న సమావేశ మందిరంలో ప్రారంభమైనాయి. రష్యా ప్రతినిధి వర్గానికి ప్రధాని కృశ్చేవ్ స్వయంగా వాయత్వం వహించి, సమాలోచనలను ఉపక్రమించారు.

సమావేశపు ప్రారంభానికి ముందు బ్రిటన్ ప్రతినిధి లార్డ్ హెయిల్‌షాం శ్రీ కృశ్చేవ్‌ను వేరే కలుసుకొన్నారు. ఇక్కడి బ్రిటన్ రాయబారి సర్ హంఫ్రీ ట్రెవెల్యన్ కూడా ఆయనవెంట వున్నారు. ఆ సమావేశంలో అణ్వాయుధ పాటవపరీక్షల నిషేధం సంగతి రాలేదనీ, రాజకీయ, ఆర్థికవిషయాల గురించే చర్చలు జరిగాయనీ తెలిసింది.

విచిత్ర పరిస్థితి

ఒకవైపున కమ్యూనిస్టు చైనాతో సిద్ధాంత విభేదాలపై రాజీ అసాధ్యమని తేలుతూ వున్న సమయంలోనే, మరొకవైపు పాశ్చాత్యదేశాలతో సమాధానం సాధ్యమనే ఆశాభావం వ్యాపించటం రష్యాను ఒక విచిత్ర పరిస్థితిలో పెట్టిందని పరిశీలకులు భావిస్తున్నారు ఈరీత్యా యావత్ప్రపంచదృష్టీ ఇప్పుడు మాస్కో మీదికి వెళ్లిందని వారి వ్యాఖ్యానం.

అమెరికాలో ధోరణులు

శ్రీ కృశ్చేవ్ స్వయంగా పాల్గొని ప్రారంభించిన మాస్కో సమాలోచనల ఫలితంపై అమెరికా పత్రికలూ, అధికారవర్గాలూ జాగ్రత్తతో కూడిన ఆశాభావం వెల్లడిస్తున్నవని పి. టి. ఐ. ప్రత్యేక విలేఖరి సి. రాఘవన్ వ్రాశారు.

చైనా కమ్యూనిస్టుపార్టీకి రష్యా కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన దీర్ఘమైన జవాబులో పాశ్చాత్య దేశాలతో సమాధానం సాధ్యమనేది ఉద్ఘాటించబడటమే కాక, చైనా జాతీయతత్వాన్ని ఆవరించి, సిద్ధాంతవిభేదాలను స్వీయాధిక్యతకు వినియోగించుకొంటున్నదని కూడా ఆరోపించటం ఈ ఆశాభావానికి కొంత కారణం.

చైనాను ఎదుర్కొనేందుకు భారతదేశానికి ఆయుధసహాయం చేయటానికి రష్యా ఉన్నట్టుగా వుండటంకూడా 'గాలిపటు'ను సూచించేదిగావున్నదని పాశ్చాత్యదేశాలవారు ఎంచుతున్నారు. అయితే అధికారవర్గాలు మాత్రం రష్యా చైనాలమధ్య ఈ చీలిక ఏర్పడటంపై వ్యాఖ్యానించేటప్పుడు చాలా జాగ్రత్త చూపిస్తున్నారు. ఉదాహరణకు అధ్యక్షుడు కెనెడీ సంపాదారు మెక్‌జార్జి బుండీ ఈ చీలిక మూలంగా ఆ దేశాలు బయటదేశాలపై కొన్ని తొందరబాటు చర్యలకు దిగవచ్చునని హెచ్చరించారు.

చైనా రష్యాలమధ్య వ్యాపారసంబంధాలు బాగా పడిపోయినట్లు గుర్తించినవారు, చైనా ఇక పాశ్చాత్యదేశాలతో ఆ సంబంధాలను పెంపొందించుకొనటానికి ప్రయత్నించవచ్చునని భావిస్తున్నారు.

చైనా ఇదివరకే కెనడా, ఆస్ట్రేలియాలతో ధాన్యం, గోధుమల బేరాలు కుదుర్చుకున్నది. బ్రిటన్‌తో వ్యాపారాన్ని ఇంకా ఎక్కువ చేసుకో ప్రయత్నించవచ్చు. అదే జరిగితే, చైనాతో వ్యాపారంపై ఎన్నో విధి నిషేధాలు పెట్టుకున్న అమెరికాకూ బ్రిటన్‌కూ మర్యాద రావచ్చు.

దక్షిణాఫ్రికాతో కూడా వ్యాపారం పెట్టుకోవటానికి చైనావారు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది.

అమెరికా చైనాతో దౌత్య సంబంధాలు పెట్టుకొని వున్నట్లయితే, పాశ్చాత్యదేశాలూ, అమెరికా ఈ చీలికను బాగా వినియోగించుకొనే వీలువుండేదని భావించే అమెరికన్ ఉద్యోగులు కొందరు వున్నారు. అయితే వీరి సంఖ్య బహు స్వల్పం. కాబట్టి వీరిమాట గణనకు రాదు.

ఇదిట్లావుంటే, అణ్వాయుధ పాటవపరీక్షల నిషేధంపై ఒప్పందానికి వ్యతిరేకత కాంగ్రెస్ వర్గాలలో ఇప్పుడు బయటపడింది. అటువంటి ఒప్పందం అమెరికా భద్రతకు లాభదాయకం కాదని సైన్యాధిపతులు భావిస్తున్నట్లు సెనేట్ సంఘం ఒకటి నిన్న వెల్లడించింది. అధ్యక్షుడు కెనెడీ రష్యాతో ఒప్పందం కుదుర్చుకోగలిగినా, దానిని సెనేట్ ఆమోదించటం కష్టం కావచ్చునని భావించేవారు వున్నారు.

బౌద్ధుల స్థితిగతులు

సైగాన్, జులై 15: దక్షిణవియత్నాం ప్రభుత్వం, తిరిగి బౌద్ధులపై అత్యాచారాలు జరప ప్రారంభించింది కాబట్టి తిరిగి బౌద్ధులు ప్రభుత్వంపై పోరుకు సిద్ధముంచుకున్నారు. అయితే ఈసారి అహింసాయుతంగా జరుగుతుంది.

ఈ విషయాన్ని తెలియజేస్తూ రివరెండ్ థిచ్ తిచ్ భీత్ దక్షిణ వియత్నాం అధ్యక్షుడు శ్రీ దీన్‌జంకు ఒక ఉత్తరంగూడా వ్రాశారు.

మధ్యఆసియాలో అణ్వాయుధాలు

బ్రిటన్ అనుమానం: కామన్సులో హీత్ ప్రకటన: అమెరికా వ్యాఖ్య

లండన్, జులై 15: పశ్చిమాసియాకు ఇదివరకే కొన్ని అణ్వాయుధాలు రవాణా అయిన సూచనలు కనిపిస్తున్నాయని బ్రిటిష్ విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ ఎడ్వర్డ్ హీత్ ఈ వేళ పార్లమెంటులో తెలియజేశారు.

అయితే ఆ వెంటనే విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ, "పశ్చిమాసియాలో ఏదో ఒక రాజ్యం ఆధీనంలో అణ్వాయుధాలు ఉన్నాయని శ్రీ హీత్ చెప్పినదానినిబట్టి అనుకోరాద"ని తెల్పారు.

అణ్వాయుధాలను తీసుకువెళ్లే రాకెట్లను గూర్చి శ్రీ హీత్ ప్రస్తావించారు గాని, అణ్వాయుధాలను గూర్చి కాదని ఆయన వివరించారు.

శ్రీ హీత్ పార్లమెంటులో మాట్లాడుతూ పశ్చిమాసియాలో అయుధాలపోటీ అభివృద్ధి చెందకుండా నిరోధించేందుకు బ్రిటన్ ప్రయత్నిస్తోందని చెప్పారు.

ఈ సందర్భంలో మరికొంత వివరించవలసిందిగా లేబర్‌పార్టీ (ప్రతిపక్షం) నాయకుడు శ్రీ క్రిస్టఫర్ మెయ్యా కోరగా శ్రీ హీత్ ఇలా అన్నారు: ప్రత్యేకించి ఈ విషయాన్ని గూర్చి నేను అందజేయదగు సమాచారం మరేమీలేదు."

అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి వ్యాఖ్య

వాషింగ్టన్, జులై 15: అణ్వాయుధాలు తీసుకువెళ్లగల రాకెట్లను గతంలో సోవియట్ యూనియన్ క్యూబాకు ఒక అరబ్‌రాజ్యానికి అందజేసి ఉంటుందని తాము విశ్వసిస్తున్నట్లు అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడు ఇక్కడ తెలియజేశారు.

రష్యా అణ్వాయుధాలు పంపిందని అనుమానించడానికి తగు ఆధారాలేవీ కనిపించటంలేదని కూడా ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఇరాక్‌లో కాసీం అధికారంలో ఉండగా సోవియట్‌యూనియన్ ఆ దేశానికి భూమిమీదనుంచి అంతరిక్షానికి వెళ్లే రాకెట్లు సరఫరాచేసిందని విదేశాంగశాఖ గతంలో విశ్వసిస్తూవచ్చిందని ఆయన అన్నారు.

కామన్స్‌సభలో బ్రిటన్ విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ ఎడ్వర్డ్ హీత్ చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి ఈ అభిప్రాయాలు వ్యక్తంచేశారు.

నాగార్జునసాగర్ డాం స్థలం: శ్రీ దేశాయ్‌సందర్శన

విజయవాడ, జులై 16: కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ మొన్న నాగార్జునసాగర్ డాం స్థలాన్ని సందర్శించారు. కేంద్రమంత్రివెంట ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి వున్నారు.

రష్యన్ దౌత్యోద్యోగి ఆకస్మిక ప్రయాణం

బ్రిటన్‌లో ఆశ్రయం పొందిన డోల్‌నిట్సినో మిత్రుడు

లండన్, జులై 15: ఇక్కడి సోవియట్ రాయబారి కార్యాలయంలో పత్రికా ఉద్యోగి అయిన జెన్నడీ స్పెవనోవ్ అకస్మికంగా మాస్కోకు బయలుదేరి వెడుతున్నారు.

సోవియట్ గూఢచారిగా ఉండి ఇక్కడ ఆశ్రయం కోరిన అనటోలీ డోల్ నిట్సిన్‌కు ఇతడు మిత్రుడు. స్వదేశం బయలు దేరటానికి స్పెవనోవ్‌కి కొన్ని గంటలు మాత్రమే వ్యవధి ఇవ్వబడిందనీ, రాత్రి అతడు హడావిడిగా తన సామాన్లు సర్దుకొంటున్నాడనీ, 'డెయిలీ స్కెచ్' పత్రిక ప్రచురించింది. డోల్ నిట్సిన్ సంగతి గురించి అడగగా, దేని గురించి నేను ఏమీ చెప్పను! అని ఆయన పలుసార్లు గట్టిగా అన్నారనీ, డోల్ నిట్సిన్‌ని స్పెవనోవ్ ఆరుసారి 1961 జులైలో కలుసుకొన్నట్లు కూడా ఈ పత్రిక ప్రచురించింది.

ఆర్థిక ప్రణాళిక ఆవశ్యకత

ఏ. సి. వివరణ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 15: ఆర్థిక ప్రణాళికయొక్క ఆవశ్యకతను నిన్న కృష్ణా నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి డివిజనల్ అక్కౌంటెంటులకు స్పష్టం చేశారు. పోషణిష్టు సమాజాన్ని సృష్టించే లక్ష్యంకల భారత దేశం వంటి రాజ్యంలో ప్రణాళిక ముఖ్యమైనది అని వారు తెల్పారు.

నిన్న డివిజనల్ అక్కౌంటెంట్ల వార్షిక సమావేశం అక్కౌంటెంటు జనరల్ కార్యాలయంలో జరిగింది.

దేశం సత్వరాభివృద్ధిని గావాలంటే ప్రజల త్యాగం అత్యంతావశ్యకమని మంత్రి తెల్పారు.

ముఖ్యంగా ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో ప్రజలు త్యాగాలకు సిద్ధపడితే, జాతీయ భావంతో కృషిచేస్తే దేశం తక్కువ వ్యవధిలో ముందుకు పోగలదని వారు చెప్పారు.

ఇంజారింగుపనులు సాగకుండా అనవసరంగా ఎటువంటి ఆటంకాలను తీసుకుని రావద్దని వారు సమావేశ ప్రతినిధులను కోరారు. ఎటువంటి పరిస్థితి ఏర్పడినప్పటికీ నిర్మాణాత్మక కార్యక్రమాలను నిలిపివేయరాదని వారన్నారు.

సమావేశానికి మంత్రి అధ్యక్షత వహించారు.

ప్రారంభంలో అక్కౌంటెంటు జనరల్ శ్రీ వి. సుబ్రహ్మణ్యం సమావేశానికి ప్రారంభోత్సవం కావించారు.

మిల్క్ ఆఫ్ మెగ్నీసియా అంటే ఏమిటి?

అది మెగ్నీసియం హైడ్రాక్సైడ్ యొక్క ఎమల్షన్—పత్తమును అరికట్టి, విరోచనకారిగా పనిచేసి, సకల విధములగు గ్యాస్ట్రిక్ పరిస్థితులను మాన్పుటకు విరివిగా వాడబడుచున్న పదార్థము.

మిల్క్ ఆఫ్ మెగ్నీసియాకు మెగ్నీసియం హైడ్రాక్సైడ్ మిక్చరు బి. పి., మెగ్నీసియా మాగ్మా యూ. ఎస్. పి., క్రీం ఆఫ్ మెగ్నీసియా బి. పి., మొదలగు పేర్లు గూడా ఉపయోగిస్తారు. దానికి ఏపేరు పెట్టినా, అసలు పదార్థము ఒక్కటే. ఎల్లరు అంగీకరించే ఫార్మాకోపియాలో విరించిన కఠిన సూత్రాలను, ప్రమాణాలను అనుసరించే ఇది తయారుచేయబడుతుంది. వ్యాపార సరళికొరకు, ఒక పేరు పెట్టి మిల్క్ ఆఫ్ మెగ్నీసియాను అమ్మినప్పటికీ, ఆ వస్తువు నాణ్యత ఎంతమాత్రము తగ్గుటగాని, హెచ్చుటగాని జరుగదు. దానిని తయారుచేయువారిని గుర్తించుటకు మాత్రమే ఆ పేరు పనికొస్తుంది.

కాని, వాడుకదారుని మనస్తత్వము ప్రకారము ఈ వ్యాపార నామము వకు ముఖ్యత ఏర్పడుతుంది. ఏమంటే, ఎల్లరు మంచిదిగా ఎరిగిన పేరు దానిని తయారుచేయువారి నిజాయితీని గూర్చి వాడుకదారునికి వలసిన హామీ నిస్తుంది. అందువలననే లెక్కకు మిక్కుటమగు వాడుకదార్లు ప్రతిరోజు MandH మిల్క్ ఆఫ్ మెగ్నీసియాను కొంటున్నారు. అది యునైటెడ్ స్టేట్స్ ఫార్మాకోపియాలోని సూత్రాల ననుసరించి తయారుచేయబడి, ఉత్పత్తివిధానంలో ప్రతిమెట్టు వద్ద దాని నాణ్యత కొరతపడకుండ పరీక్షింపబడి, స్వచ్ఛతలోను, పవిత్రతములోను సంపూర్ణ దోషరహితముగ నుండుటయేకాక, అన్నిటికన్న మిన్నగ, తదితర MandH ఫార్మాస్యూటికల్ వస్తువులవలె ఔషధ క్షేత్రంలో ఏభై ఏండ్లకు పైగా గడించిన అనుభవము దీని వంటియందుట తటస్థించినది.

మార్టిన్ అండ్ హారిస్ ప్రైవేటు రిజిస్టర్డ్ ఆఫీసు: మర్కెంటైల్ బిల్డింగ్స్, లాల్‌బజారు, కలకత్తా-1

అణ్వస్త్రపరీక్షలపై పరిమిత నిషేధం సాధ్యంకాగల సావకాశం

మాస్కోలో అమెరికా, బ్రిటన్, రష్యాల తొలిరోజు చర్చలు

మాస్కో, జులై 16:

అణ్వాయుధ పాటవ పరీక్షలపై పరిమిత నిషేధం సందర్భంలో సమాధానం కుదిరే సావకాశం సమధికంగా కనిపిస్తున్నదని రష్యా, బ్రిటన్, అమెరికా ప్రతినిధుల తొలిరోజు సమాలోచనల అనంతరం పాశ్చాత్య పరిశీలకులు భావిస్తున్నారు.

నాటో వార్సా రాజ్యకూటాల మధ్య నిరాక్రమణ సంధిగురించి ఈ నెలారంభంలో శ్రీ కృశ్చేవ్ చేసిన సూచన, రష్యా పరిమిత ఒప్పందాన్ని అంగీకరించేందుకు ఒక షరతువంటిదికాదని రష్యన్ ఉద్యోగులే సూచించినట్లు తూర్పు యూరప్ దౌత్య వర్గాలవారు అన్నారు.

సమాలోచనలు నిన్న క్రెమ్లిన్‌లో శ్రీ కృశ్చేవ్ కచేరీకి ప్రక్కనవున్న సమావేశ మందిరంలో ప్రారంభమైనాయి. రష్యా ప్రతినిధి వర్గానికి ప్రధాని కృశ్చేవ్ స్వయంగా వాయత్వం వహించి, సమాలోచనలను ఉపక్రమించారు.

సమాలోచనల ప్రారంభానికి ముందు బ్రిటన్ ప్రతినిధి లార్డ్ హెయిల్‌షాం శ్రీ కృశ్చేవ్‌ను వేరే కలుసుకొన్నారు. ఇక్కడి బ్రిటన్ రాయబారి సర్ హంఫ్రీ ట్రెవెల్యన్ కూడా ఆయనవెంట వున్నారు. ఆ సమావేశంలో అణ్వాయుధ పాటవపరీక్షల నిషేధం సంగతి రాలేదనీ, రాజకీయ, ఆర్థికవిషయాల గురించే చర్చలు జరిగాయనీ తెలిసింది.

విచిత్ర పరిస్థితి

ఒకవైపున కమ్యూనిస్టు చైనాతో సిద్ధాంత విభేదాలపై రాజీ అసాధ్యమని తేలుతూ వున్న సమయంలోనే, మరొకవైపు పాశ్చాత్యదేశాలతో సమాధానం సాధ్యమనే ఆశాభావం వ్యాపించటం రష్యాను ఒక విచిత్ర పరిస్థితిలో పెట్టిందని పరిశీలకులు భావిస్తున్నారు ఈరీత్యా యావత్ప్రపంచదృష్టీ ఇప్పుడు మాస్కో మీదికి వెళ్లిందని వారి వ్యాఖ్యానం.

అమెరికాలో ధోరణులు

శ్రీ కృశ్చేవ్ స్వయంగా పాల్గొని ప్రారంభించిన మాస్కో సమాలోచనల ఫలితంపై అమెరికా పత్రికలూ, అధికారవర్గాలూ జాగ్రత్తతో కూడిన ఆశాభావం వెల్లడిస్తున్నవని పి. టి. ఐ. ప్రత్యేక విలేఖరి సి. రాఘవన్ వ్రాశారు.

చైనా కమ్యూనిస్టుపార్టీకి రష్యా కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన దీర్ఘమైన జవాబులో పాశ్చాత్య దేశాలతో సమాధానం సాధ్యమనేది ఉద్ఘాటించబడటమే కాక, చైనా జాతీయతత్వాన్ని ఆవరించి, సిద్ధాంతవిభేదాలను స్వీయాధిక్యతకు వినియోగించుకొంటున్నదని కూడా ఆరోపించటం ఈ ఆశాభావానికి కొంత కారణం.

చైనాను ఎదుర్కొనేందుకు భారతదేశానికి ఆయుధసహాయం చేయటానికి రష్యా ఉన్నట్టుగా వుండటంకూడా 'గాలిపటు'ను సూచించేదిగావున్నదని పాశ్చాత్యదేశాలవారు ఎంచుతున్నారు. అయితే అధికారవర్గాలు మాత్రం రష్యా చైనాలమధ్య ఈ చీలిక ఏర్పడటంపై వ్యాఖ్యానించేటప్పుడు చాలా జాగ్రత్త చూపిస్తున్నారు. ఉదాహరణకు అధ్యక్షుడు కెనెడీ సంపాదారు మెక్‌జార్జి బుండీ ఈ చీలిక మూలంగా ఆ దేశాలు బయటదేశాలపై కొన్ని తొందరబాటు చర్యలకు దిగవచ్చునని హెచ్చరించారు.

చైనా రష్యాలమధ్య వ్యాపారసంబంధాలు బాగా పడిపోయినట్లు గుర్తించినవారు, చైనా ఇక పాశ్చాత్యదేశాలతో ఆ సంబంధాలను పెంపొందించుకొనటానికి ప్రయత్నించవచ్చునని భావిస్తున్నారు.

చైనా ఇదివరకే కెనడా, ఆస్ట్రేలియాలతో ధాన్యం, గోధుమల బేరాలు కుదుర్చుకున్నది. బ్రిటన్‌తో వ్యాపారాన్ని ఇంకా ఎక్కువ చేసుకో ప్రయత్నించవచ్చు. అదే జరిగితే, చైనాతో వ్యాపారంపై ఎన్నో విధి నిషేధాలు పెట్టుకున్న అమెరికాకూ బ్రిటన్‌కూ మర్యాద రావచ్చు.

దక్షిణాఫ్రికాతో కూడా వ్యాపారం పెట్టుకోవటానికి చైనావారు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది.

అమెరికా చైనాతో దౌత్య సంబంధాలు పెట్టుకొని వున్నట్లయితే, పాశ్చాత్యదేశాలూ, అమెరికా ఈ చీలికను బాగా వినియోగించుకొనే వీలువుండేదని భావించే అమెరికన్ ఉద్యోగులు కొందరు వున్నారు. అయితే వీరి సంఖ్య బహు స్వల్పం. కాబట్టి వీరిమాట గణనకు రాదు.

ఇదిట్లావుంటే, అణ్వాయుధ పాటవపరీక్షల నిషేధంపై ఒప్పందానికి వ్యతిరేకత కాంగ్రెస్ వర్గాలలో ఇప్పుడు బయటపడింది. అటువంటి ఒప్పందం అమెరికా భద్రతకు లాభదాయకం కాదని సైన్యాధిపతులు భావిస్తున్నట్లు సెనేట్ సంఘం ఒకటి నిన్న వెల్లడించింది. అధ్యక్షుడు కెనెడీ రష్యాతో ఒప్పందం కుదుర్చుకోగలిగినా, దానిని సెనేట్ ఆమోదించటం కష్టం కావచ్చునని భావించేవారు వున్నారు.

వ్యవసాయాభివృద్ధికి చిన్న ట్రాక్టర్ల ఉత్పత్తి

పారిశ్రామికులకు కేంద్రమంత్రి విజ్ఞప్తి: నూతనపరికరాలవల్ల లాభాలపై వివరణ

న్యూఢిల్లీ, జూలై 15: అధునాతన వ్యవసాయపు పనిముట్లను వాడుక చేయటం, వాటినిప్రచారంలోకి తేవటం వల్ల వ్యవసాయోత్పత్తి పెరగటమేగాక అది గ్రామాలను పారిశ్రామికవంతం చేసే టటువంటి పెక్కు సమస్యలను పరిష్కరించటానికి సాయపడుతుందని కేంద్ర వ్యవసాయ మంత్రి, డా. రాంసుభాగ్ సింగ్ నేడిక్కడ వెల్లడిచేశారు.

విజ్ఞాన భవనంలో ఆధునాతన వ్యవసాయ పరికరాల ఉత్పత్తి, ప్రచారానికి సంబంధించిన రెండురోజుల సమావేశం ప్రారంభమయ్యింది. సమావేశానికి మంత్రి ప్రారంభోత్సవం చేశారు.

సమావేశాన్ని, సహకారశాఖలమంత్రి, శ్రీ ఎస్. కె. డే. అధ్యక్షత వహించారు. పిత్తులు, క్రిమిసంహారక ఔషధాలు, ఎరువులు, అభివృద్ధిచెందిన పరికరాలు మున్నగు అన్ని దిశల్లోను మనం అభివృద్ధిని సాధించవలసియున్నదని శ్రీ డే తెల్పారు.

ఇటువంటి సమావేశం జరగటం ఇదే మొదటిసారి. సమావేశానికి దేశమంతటినుండి రైతులు, గ్రామ శిల్పులు; వ్యవసాయ ఇంజనీర్లు, ఉత్పత్తిదార్లు, వ్యవసాయ పనిముట్లు తయారుచేసే వారల ప్రతినిధులు హాజరవుతున్నారు.

రైతులకు సరసమైన ధరలకు అందివ్వగల సామాన్య పరికరాలను, రైతులకు క్రమతగ్గించి బాగా పనిచేయగల పరికరాలను తయారుచేయాలని శ్రీ డే విజ్ఞప్తి చేశారు. ఎక్కువ ఆదివారంరంగలో తయారు కావాలని తాము కోరుతున్నామని వారు చెప్పారు.

ఇట్టి వ్యవసాయ పనిముట్లను కూర్చుటానికి ప్రభుత్వం గ్రామశిల్పులకు తగు మొత్తంలో ఇనుము, ఉక్కు సరఫరా చేయాలని వారు సూచించారు. ప్రస్తుత శిక్షణాకేంద్రాలు ఈ పనిముట్ల వాడుకలో రైతులకు శిక్షణ యివ్వాలనికూడా వారు సూచించారు.

ప్రభుత్వ బీజ క్షేత్రాలు, పరిశోధనా క్షేత్రాలు ఈపనిముట్లను వాడుకచేసి వాటి ప్రయోజనాలను రైతులకు ప్రయోగించి చూపాలని వారుకోరారు. గ్రామ సేవకులు, కార్యకర్తలకు వాటిని వినియోగించటంలో శిక్షణ యివ్వాలని వారు రైతులకు వాటిని ప్రయోగించి చూపాలి. పనిముట్లు కూర్చు, మరమ్మత్తు విషయాల్లో గ్రామ శిల్పులకు తగుశిక్షణ యివ్వాలి.

10 హార్స్ పవర్‌కన్నా తక్కువగా చిన్న ట్రాక్టర్లను తయారుచేయటానికి ప్రాధాన్యత నివ్వాలని డా॥ రాం సుభాగ్‌సింగ్ ఉత్పత్తిదార్లను కోరారు. ఇట్టి ట్రాక్టర్లను ఉత్పత్తి చేయటానికి మూడు సంవత్సరాలు రైసెన్సులిచ్చినప్పటికి అవి భారత స్థితిగతులకు తగిన చిన్న ట్రాక్టర్లను తయారు చేయలేక పోయాయని వారన్నారు. ఈ చిన్న ట్రాక్టర్ల ధర రు 2000 రు 2500 మధ్య ఉంటుందని వారు తెల్పారు.

20-45 హెచ్. పి. మధ్యలోని పెద్ద ట్రాక్టర్ల ఉత్పత్తికి 5 సంవత్సరాలు రైసెన్సులు యివ్వబడ్డాయి. అందులో మూడు ఉత్పత్తిని ప్రారంభించాయి. ఏటా 7500 ట్రాక్టర్ల పూర్తి ఉత్పత్తిని చేరుకోవటానికి వాటికి మరో రెండేళ్ళు పడుతుంది. దేశంలో ట్రాక్టర్ల అవసరాలు సుమారు 10,000 అని అంచనా.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు

కొత్తగూడెం ధర్మల్ పథకం

టెండరు ప్రకటన నెం.

గంటల పంచాంగం

శ్రీ శోభకృన్నామ సం॥ ఆషాఢ
బహుళ ఏకాదశి

1963 సం॥ జూలై 17 బుధవారం బు॥ ఏకాదశి ప. 10-51; కృత్తిక ఉ. 6-32; రోహిణి రె. 4-50; వర్జ్యం రా. 9-24 ల 10-53 కు. ఖ॥ ద్వాదశి జూలై 18 గురువారం గు॥ ద్వాదశి ప. 8 22; మృగశిర రా. 3-16; వర్జ్యం ప. 10-5 ల 11-35 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము; తన మనంబునకగు దా
నొరులకు నవి పేయకునికి
కరణము పరమధర్మపథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ శోభకృన్నామ సం॥ ఆషాఢ
బహుళ ఏకాదశి
బుధవారం

అణ్వస్త్ర పరీక్షలు

అణ్వస్త్రపరీక్షల నిషేధంపై ఒప్పందం కుదుర్చుకోడానికి అమెరికా, బ్రిటన్, రష్యాలు మాస్కోలో సమావేశం అవుతున్నాయి. అప్పుడే తొలిరోజు సమావేశం కూడా జరిగింది. ఈచర్చల్లో పాల్గొంటున్న హారిమన్ ఊహ ప్రకారం ఇవి ఒక వారం రోజులపాటు జరగగలవని తెలుస్తున్నది.

ఏమైనా ఈ వారంరోజుల్లోను ప్రపంచంలో ఉద్రేకాలు తగ్గడానికీ, ప్రచ్ఛన్నయుద్ధాన్ని నివారించడానికి మార్గం ఏర్పడడమో ఏర్పడకపోవడమో తేలిపోతుంది.

మాస్కోలో ఈమంతనాలు ప్రారంభం కావడానికి ముందు ఏర్పడిన పరిస్థితులు రెండు విధాలుగా వున్నాయి. (1) జెనీవాలో జరిగిన నిరాయుధీకరణ మంతనాలు ఎంతమాత్రం ముందుకు సాగకుండా ఆగిపోవడం; (2) అటు అమెరికాఅధ్యక్షుడు, ఇటు రష్యా ప్రధాని ఇద్దరూ కూడా ప్రపంచంలో ఉద్రేకాలను తగ్గించడంకోసం తాము తమతమ విధానాలకు లోబడి ఏమి చేయడానికైనా సిద్ధంగా ఉన్నామని ప్రకటించడం; ఇంతకూ జెనీవాలో మంతనాలు ప్రతిష్ఠంభన పాలు అయిన తర్వాత, వీరు ఈ ప్రకటనలు చేయడం, మాస్కో మంతనాలకు అంగీకరించడం చూస్తే ముఖాముఖి అన్ని సమస్యలను పరిశీలన చేసుకొని ఎక్కడ ఎక్కడ ఒప్పందం సాధ్యమో ఎక్కడ ఎక్కడ సయోధ్య సాధ్యమో తెల్సుకోడానికి నిశ్చయించుకున్నారనే విషయం అవుతున్నది.

లండన్‌నుంచి మాస్కో మంతనాలకు బయలుదేరుతూ శ్రీ అవెరెల్ హారిమన్ తుమాటే అన్నారు. అణ్వస్త్ర పరీక్షల వ్యవహారంలో పరిమితంగానైనా సమాధానాన్ని కుదుర్చుకోడానికి తమ అధ్యక్షుడు సిద్ధంగా వున్నారని, మాస్కోలో ఈ విషయంపై ఒప్పందం కుదుర్చుకోడానికే అన్నివిధాలా ప్రయత్నించవలసిందని తనకు ఆదేశం వున్నదని అన్నారు. ఈవిధంగా బ్రిటన్ అమెరికా ఈ మంతనాలలో ఐక్యకంఠంతో వ్యవహరించడానికి నిశ్చయించుకున్నాయి గనుక, బ్రిటన్ విధానం కూడా ఇందుకు భిన్నం కాదని మొదట చెప్పవలసిన అవసరం లేదు.

ఇప్పుడు కట్టా ఇదివరకు ఒప్పందానికి వున్న అడ్డంకులు కూడా చాలావరకు తొలగిపోయినాయి. తూర్పుబెర్లిన్ ఉపన్యాసంలో రష్యా ప్రధాని అణ్వస్త్ర పరీక్షల నిషేధపు ఒప్పందాన్ని వార్సా-నాటో మండలాలమధ్య నిర్యుద్ధసంధితో ముడిపెట్టినట్లు కన్పించినా, ఆతర్వాత అట్టి నిబంధన ఏమీ లేదని విశదంచేశారు. అంటే ఆ నిర్యుద్ధసంధితో నిమిత్తం లేకుండానే అణ్వస్త్రపరీక్షా నిషేధం వ్యవహారంలో ఒప్పందానికి రావడానికి ఆయనకూడా సంసిద్ధత చూపుతున్నారన్న మాట.

ఇక్కడ మరొకవిషయం కూడా గమనించవలసింది వున్నది. ఇంతవరకు అణ్వస్త్ర పరీక్షల నిషేధం విషయంలో ప్రత్యక్షపరీక్షలు తనిఖీలదగ్గరే తగాదావస్తున్నది; ఈ పరీక్షలు భూగర్భంలో జరిగేవాటికి మాత్రమే అవసరం అవుతున్నాయి. ఇప్పుడు రష్యాప్రధాని ఆ భూగర్భపరీక్షలను ప్రస్తుత మంతనాలలో తీసుకురానవసరం లేదన్నారు; ప్రస్తుతం ఒప్పందం కుదిరితే ఆ ఒప్పందంలో ఈ అంశం చేర్చనవసరం లేదన్నారు; అంటే ఆ భూగర్భ పరీక్షలకు సంబంధించిన ప్రస్తావనే వదిలివేద్దామన్నారు. ఇందుకు పాశ్చాత్యరాజ్య ప్రతినిధులు అభ్యంతరం చెప్పవలసిన అవసరం కనిపించదు.

ఇట్లా పరిస్థితి అంతా ఈ అణ్వస్త్ర పరీక్షల పరిమిత నిషేధం విషయంలో ఒప్పందం కుదరడానికి ఎంతో అనుకూలంగా వుంది. ఇటు పాశ్చాత్యరాజ్యాల ప్రతినిధులు అటు రష్యా మనస్సుల్లో ఇతరమైన అరమరికలు లేకుండా వ్యవహరిస్తే ఈ రకమైన ఒప్పందం కుదరడానికి ప్రతిబంధకం ఏమీ కనిపించడం లేదు. ప్రపంచ శ్రేయస్సును కోరి, బాధ్యత అంటే ఏమిటో తెలియని రాజ్యాల చేతుల్లో అణ్వస్త్రాలు పడకముందే, ఇట్టి ఒప్పందాన్ని రాజ్యాలు కుదుర్చుకొనడం, కుదుర్చుకొని దానిని అంతర్జాతీయ సంప్రదాయం క్రింద, ధర్మం క్రింద ప్రకటించడం అవసరం. అంతేగాక ఇప్పుడు ఈ పరిమిత పరిధిలోనైనా సరే ఈ ఒప్పందం కుదరితే ప్రపంచం ఎదుర్కొంటున్న తక్కిన గడ్డుసమస్యలను పరిష్కరించుకోవలడానికి కూడా అనుకూలమైన పరిస్థితి, వాతావరణం ఏర్పడతాయి.

అందుకే ప్రపంచ ప్రజలంతా మాస్కోలో ఈ మంతనాలు సఫలంకావాలని కోరుకుంటున్నారు. అవి సఫలం జయప్రదం అయ్యేట్లు చేసే బాధ్యత అగ్రరాజ్యాలైన అమెరికా, రష్యాల మీద, బ్రిటన్ మీద వుంది.

బ్రహ్మపుత్రకు తిరిగి వరదలు

అస్సాంలో 300 గ్రామాలు ముంపు

గౌహతి, జూలై 16: గత కొద్ది రోజులుగా ధారాపాతంగా కురుస్తున్న వర్షాలకు బ్రహ్మపుత్ర, ఉపనదులతోపాటు అస్సాంలోని చెక్కు ప్రాంతాలను ముంచివేసింది.

ఈ బుధవారంతో వరద ఇట్టా ముంచుకు రావటం అన్నదే మరి రెండవసారి.

ఈ వరద మామూలుగా ఉత్తర లఖీపూర్ డివిజన్‌లో దాదాపు 300 గ్రామాలు దెబ్బతిన్నాయి.

గౌహతిదగ్గర బ్రహ్మపుత్ర మట్టం నేడు 4 అంగుళాలు పడిపోయినప్పటికీ ప్రమాదాన్ని సూచించే హద్దు మీద ఇంకా 3 అడుగుల 4 అంగుళాలు ఉంది.

కువైట్‌లో లక్ష్మీమీనన్

కువైట్, జూలై 15: భారత విదేశాంగ శాఖ సహాయమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ నేడు కువైట్ చేరుకున్నారు. ఇక్కడ ఆమె కొంతకాలం పాటు వుంటారు.

ఆఫ్రికా ఆర్థిక సంఘం సభ్యత్వం

ఉపసంహరణకు ద. ఆఫ్రికా నిర్ణయం

ప్రిటోరియా, జూలై 15: "ఆఫ్రికారాజ్యాలు ప్రస్తుతం ప్రదర్శిస్తున్న వైరభావం దృష్ట్యా" సమితి తాలూకు ఆఫ్రికా ఆర్థిక సంఘంనుంచి ఉపసంహరించుకోవాలని దక్షిణాఫ్రికా నిశ్చయించుకున్నట్లు ప్రధాని డా॥ హెన్‌డ్రిక్ వెర్వోర్డు నేటి రాత్రి ఇక్కడ ప్రకటించారు.

ఆఫ్రికా ఆర్థిక సంఘంనుంచి దక్షిణాఫ్రికను తొలగించాలని ఆఫ్రికారాజ్యాలు ప్రయత్నిస్తున్నాయని డా॥ వెర్వోర్డ్ తమ ప్రకటనలో పేర్కొన్నారు.

"అలాంటి సభ్యత్వంవల్ల రిపబ్లిక్‌కు ఎట్టి ప్రయోజనం సమకూరదు" అని ఆయన అన్నారు.

"ఆర్థిక, సాంఘిక సంక్షేమ రంగాలలో సహాయం కావలసివచ్చే మారిన రాజ్యాలకు తోడ్పడేందుకే దక్షిణాఫ్రికా ఆఫ్రికా ఆర్థిక సంఘంలో సభ్యత్వం పొందింది. ఆఫ్రికా రాజ్యాలు ప్రస్తుతం ప్రదర్శించిన వైరభావం దృష్ట్యాను, దక్షిణాఫ్రికా ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం కల్పించుకోవడానికి, దానిని అవమానపరచడానికి అని చేస్తున్న ప్రయత్నాల దృష్ట్యాను ప్రభుత్వం ఇప్పుడీ నిర్ణయానికి వచ్చింది. ఆ రాజ్యాల వైఖరి మారేవరకూ దక్షిణాఫ్రికా ఆఫ్రికా రాజ్యాల ఆర్థికసంఘం కార్యకలాపాలలో పాల్గొనదు" అని ఆయన వివరించారు.

సమితి తాలూకు ఇతర ప్రత్యేక సంఘాలలో సభ్యత్వం విషయంలోనూ, ఆఖరికి సమితి సభ్యత్వం విషయంలోనూ కూడా ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిశీలన జరిపి దక్షిణాఫ్రికా సంక్షేమానికి అనుగుణమైన నిర్ణయాలు చేయగలదని ప్రధానమంత్రి చెప్పారు.

ఆఫ్రికా ఆర్థికసంఘం 1958 లో ఏర్పాటైంది.

చైనా ప్రకటన

హాంగ్‌కాంగ్, జూలై 15: చైనా దక్షిణాఫ్రికాతో ఇకమీదట కూడా ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని వివిధమైన వ్యాపార సంబంధాలు పెట్టుకోదని నవచైనా వార్తాసంస్థ నేడు ఒక ప్రకటన చేసింది.

1960 లో చైనా దక్షిణాఫ్రికాతో తన వ్యాపార సంబంధాలు తెగతెంపులు చేసుకున్నదని ఈ ప్రకటన జ్ఞాపకంచేసింది.

ఈజిప్టు చే రాకెట్ పరీక్షలు

కైరో రేడియో ప్రకటన

కైరో, జూలై 15: "భూమినుంచి అంతరిక్షంలోకివెళ్లే విమాన విధ్వంసక రాకెట్‌ను" అధ్యక్షుడు శ్రీ నాసర్ సమక్షంలో నేడు విజయవంతంగా ప్రయోగించటం జరిగిందని కైరో రేడియో ప్రకటించింది.

"పూర్తిగా ఈజిప్టులో తయారైన" నాలుగు వేదశ రాకెట్లను కైరోకు సుమారు 50 మైళ్ల దూరంలోని వేదారిలో ఈజిప్టు ప్రయోగించిందని అధ్యక్షుడు శ్రీ నాసర్ గత సంవత్సరం జూలై 21 న తేదీన ప్రకటించారు.

వీటిలో "కాంకరర్" అన్న పేరుగల రెండు రాకెట్లు సుమారు 375 మైళ్లు, "విక్టోరియస్" అన్న పేరుగల మరో రెండు రాకెట్లు సుమారు 230 మైళ్లు ప్రయాణం చేశాయి.

అంతరిక్ష పరిశోధనల నిమిత్తం త్వరలో ఒక "ప్రత్యేక" రాకెట్‌ను ప్రయోగించవచ్చునని ఈజిప్టులో పని చేస్తున్న జర్మన్ విజ్ఞాన శాస్త్రవేత్తలకు సన్నిహితులైనవారు ఒకరు గత ఏప్రిల్ 11 న తేదీన తెల్పారు.

కృత్రిమ ఉపగ్రహాన్ని తీసుకువెళ్లే బహుదశం రాకెట్‌ను జనతిరాలలో ఈజిప్టు ప్రయోగించవచ్చునని ఏప్రిల్ 19 న తేదీన లెబనాన్‌లోని ప్రముఖ వార్తాపత్రిక ఎల్ అన్వార్ తెలియజేసింది.

నేటి ప్రయోగం ఎక్కడ జరిగిందో కైరో రేడియో వివరించలేదు.

భూమినుంచి అంతరిక్షానికి వెళ్లే రాకెట్ల విషయం ఈజిప్టు ఆధునికత్వాన్ని పేర్కొనటం ఇదే మొదటి తడవ. గత సంవత్సరం జూలైలో ప్రయోగించినవి భూమి నుంచి భూమికి ప్రయాణంచేసే రకం. వాటిని ప్రయోగించినప్పుడు పత్రికా విలేకరులను ఆహ్వానించారు.

ఇండోనీసియాలో రైలు ప్రమాదం

29 మంది మృతి

జకార్తా, జూలై 15: ఇండోనీషియాలో సురబాయా ప్రాంతంలో రైలు ప్రమాదం సంభవించి 29 మంది చనిపోయారు. 40 మంది క్షతగాత్రులైనారు.

ఈ సంఘటన పిన్న రిగినట్లు అంటారా వార్తాసంస్థ ప్రకటించింది.

ఈ రైలు సురబాయానుంచి జకార్తాకు పోతున్నది. దారి వర్షతాలగుండా పోతున్నప్పుడు, ఒక బోగీనిడి, పాగుగవడింది.

విదర్భ ప్రాంతం విద్యార్థుల హర్తాళ్

విద్యా సంబంధమైన రాయితీలు తీసివేసిన ఫలితం

నాగపూరు, జూలై 15: రాష్ట్రప్రభుత్వం, విద్యాభ్యాసానికి సంబంధించిన సదుపాయాలు తీసివేసినందుకు నిరసనగా విదర్భ ప్రాంతం నెకుండరీ పాఠశాల విద్యార్థులు వారమంది ఇవాళ పాఠశాలలకు వెళ్లకుండా గైరుహాజరైనారు. విద్యార్థుల స్కూలుబోర్డు రాయితీ సంఘం అధ్యక్షుడు నాగపూర్ మేయరు అయిన శ్రీ టి. జి. దేశముఖ్ తమ సంస్థానాన్ని అడిగిన సమాచారాన్నిబట్టి అకోలా, అమరావతిలో హర్తాళ్ జయప్రదమైందని, ఇవాళ ఇతర చోట్లనుంచి సమాచారంకోసం ఎదురుచూస్తున్నామని అన్నారు.

అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధం

మాస్కో సమావేశానికి 10లక్షల సంతకాల మహజర్

న్యూఢిల్లీ, జూలై 15: అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధించే ఒప్పందానికి రావలసిందిగా, నేడు మాస్కోలో ఈ విషయమై సమాలోచనలు ప్రారంభిస్తున్న రష్యా, బ్రిటన్, అమెరికాల ప్రతినిధులకు 10 లక్షల మంది సంతకాలతో ఇక్కడినుంచి ఒక విజ్ఞాపన పంపబడింది.

ఈ సంతకాలు సేకరించిన సంఘం అధ్యక్షుడు టి. టి. సి. గ్, ఇది 1961 నవంబరులో ఏర్పడింది. రాజకుమారి అమృతకౌర్ ప్రకాశ్ నారాయణ్ దీని కార్యవర్గ సభ్యులు. శ్రీయుతులు సి. డి. దేశ్‌ముఖ్, హెచ్. ఎన్. కుంజ్రు, విజయలక్ష్మి పండిట్, ఫ్రాంక్ ఆంథోనీ ప్రభృతులు నాయకవర్గంలో వున్నారు.

గాల్‌చెర్‌స్టానే అమెరికా రాయబారిగా పదవీ స్వీకారంచేస్తున్న చెస్టర్ బౌల్స్, పిమ్ [illegible] ఢిల్లీలో రాయబారిగా పనిచేసినవారే.

సంహావలోకనం

ధాన్యం ధరల విధానం విఫలం

* శ్రీ కృష్ణ భాటియా *

కేంద్రమంత్రి మండలిలో శ్రీ జి. ఎల్. నందా, శ్రీ ఎస్. కె. పాటిల్ వక్త్రత్వాల మధ్య ఎలాంటి సామ్యంలేదు. వారి రాజకీయ అభిప్రాయాలు కూడా విభిన్నమైనవి. కనుకనే ధరల పెరుగుదల విషయమై గత కొన్ని రోజులుగా వీరు ఉభయులు నవమ్మీగా విచారం వెల్లడించటం పెక్కుమందికి ఆశ్చర్యం కలిగించింది.

పలువురు వర్తకులు అక్రమ లాభాలు ఆర్జిస్తున్నారనీ, ధరల పెరుగుదల ప్రభుత్వానికి ఆందోళనకరంగా పరిణమించిందనీ వీరిద్దరూ గత వారంలో మొట్టమొదటి సారిగా అంగీకరించారు. అయితే ఒక వంకన స్థూలంగా ఈ అంగీకారం కనిపించినా, వారి వారి ప్రత్యేకాభిప్రాయాలు కూడా ఇందులో ద్యోతకం కాకపోలేదు.

వాడకందారుల సహకార సంస్థలు అంటూ ఎనిమిది మాసాలక్రితం తాము దేశానికి అందజేసిన పథకం కాగితంమీద మాత్రమే ఉండి పోయిందన్న సంగతి శ్రీ నందా విస్మరించనట్లుగానే కనిపిస్తోంది. దుకాణాలలో ధరలపట్టికలు ప్రదర్శించాలని నిర్బంధించినందువల్లగాని, తదితర కఠిన చర్యలవల్లగాని, అక్రమ లాభాలు ఆర్జించే వర్తకులు భయపడక పోవటం కూడా ఆయనకు నిరుత్సాహం కలిగించింది.

ఆహారశాఖమంత్రి విచారం మరింత లోతైనది. ఎవరి స్వేచ్ఛాంకోసం ప్రాకులాడి, తాము సిద్ధాంత సంబంధమైన విమర్శలకు, అవహేళనకు గురి కావలసి వచ్చిందో ఆ తిండిగింజ వర్తకులే ఆయనను మోసగించారు.

"ప్రభుత్వానికీ, వర్తకులకు మధ్య కొనసాగిన ప్రణయం అంతరించింది" అంటూ శ్రీ పాటిల్ ఆగ్రహావేశాలతో చేసిన ప్రకటనమబట్టే వర్తకుల మోసం చూచి ఆయన ఎంతగా నిరాశ చెందిందీ తెలుస్తోంది. కాని ఇలాంటి సందర్భాలలో కోపం అట్టేకాలం ఉండకపోవటం పరిపాటి కాబట్టి, శ్రీ పాటిల్ ఆ వెంటనే తమ ధోరణి మార్చుకుని "కనీసం మూడు నెలలపాటు సరసమైన ధరలు పుచ్చుకోండి" అని వర్తకులకు విజ్ఞప్తి చేశారు. ఇది "ప్రణయాన్ని" ఏదోవిధంగా కొనసాగించేందుకు గత్యంతరం లేక చేసిన ప్రయత్నంగా కనిపిస్తుంది.

మంత్రికి, వర్తకులకు మధ్య వచ్చిన కీచులాట త్వరలోనే సమసిపోయి శాంతి ఏర్పడిందిగాని, దీనివల్ల ఒక గుణపాఠం మాత్రం తెలిసి వచ్చింది. ఆహార, వ్యవసాయ శాఖ ప్రతిష్ఠ, పలుకుబడి వర్గంమీద ఆధారపడి ఉంటాయన్న విశ్వాసం కొంతవరకూ మాత్రమే నిజమని ఈ ఉదంతం నిరూపించింది. వర్తకుల సద్భావానికి కూడా అందుకు సమానమైన ప్రాముఖ్యం కలదని నిష్పన్నమైంది. ఆహారశాఖమంత్రి, అక్రమ లాభాలు ఆర్జించే వర్తకులతో వ్యవహరించటంలో దేశరక్షణ నిబంధనల క్రింద తమకు సంక్రమించిన విస్తృతాధికారాలను వినియోగించుకోవాలని యోచించక పోవడానికి ఇది ఒక కారణం కావచ్చు.

వర్తకులతో మంత్రి ఏదో విధంగా రాజీ పడినంతమాత్రంచేత ఆహార పదార్థాల ధరల పెరుగుదలవల్ల ఏర్పడిన తీవ్రతర పరిస్థితి మారబోదు. అట్లా కాకపోతే, తాము అనుసరిస్తున్న ఆహారవిధానంలో అమేయమైన విశ్వాసంకల శ్రీ పాటిల్ కంట్రోళ్లనీ, రేషనింగ్ అనీ వెగటు కలిగించే ప్రస్తావన బహిరంగంగా తెచ్చేవారే కాదు.

సమస్య ఎంత తీవ్రతరంగా ఉన్నదో గుర్తించిన ఆహార శాఖామంత్రి, ఈ చిక్కులను పరిష్కరించేందుకు వెంటనే వాషింగ్టన్ వెడుతున్నట్టు ఎందుకు ప్రకటించలేదో ఆశ్చర్యకరంగా ఉన్నది. ఇలాంటి పర్యటనలకు ఆయన పూనుకొనటమే జరిగినట్లయితే ఏదోవిధంగా నచ్చజెప్పి శ్రీ నందాను కూడా తమ వెంట తీసుకువెళ్లటం ప్రయోజనకరం.

* * *

పత్రికా రచయితలు వ్యంగ్య ధోరణిలో శ్రీ నందాను గూర్చీ, శ్రీ పాటిల్‌ను గూర్చీ రచనలు చేసినంతమాత్రాన ధర పరులు తగ్గటంగాని, ఆపోలోత్పత్తి అధికం కావటం కాని జరుగదని స్పష్టం అవుతునే ఉన్నది. నిపుణులైనవారు ఏళ్ల తరబడి వ్యాసాలు వ్రాసినా ఈ సమస్య పరిష్కారం దరిదాపుల్లో కనిపించటంలేదు.

స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో ప్రధాన మంత్రి ప్రజానీకాన్ని ఉద్దేశించి ఒక ప్రకటన చేస్తూ, ఆహారోత్పత్తి విషయంలో ప్రభుత్వం ఒక్క ఏడాదిలో స్వయం సమృద్ధి సాధించాలని సంకల్పించిందనీ, విదేశీ ఎగుమతులపై ఆధారపడరాదని నిశ్చయించుకున్నదనీ చెప్పారు. అప్పుడే 15 సంవత్సరాలు గడిచిపోయాయి. ఆహార శాఖలో ఐదుగురు మంత్రులు మారారు. పరిస్థితి మాత్రం యథాప్రకారంగా ఉండిపోయింది. వ్యవసాయ రంగంలో మన వైఫల్యం అమెరికాలో ఒక శాసనానికి కారణమైంది. దానినే పి. ఎల్. 480 "కార్యక్రమం" అని అంటున్నారు.

నిజానికి ఈ రంగంలో ప్రభుత్వ లక్ష్యాలు ఏమిటో ఈ నాటికి కూడా కనీసం కాగితం మీదనైనా విస్పష్టంగాలేవు. వచ్చే మూడేళ్లలో స్వయం సమృద్ధి సాధించాలన్నది తృతీయ పంచవర్ష ప్రణాళిక లక్ష్యంగా ఉన్నది. అయితే ఆహారశాఖామంత్రి దృష్టిలో మరొక పథకం ఉన్నట్లు కనిపిస్తోంది. ఆ లక్ష్యాన్ని సుమారు ఒక దశాబ్దంలో సాధించగలమని ఆయన నమ్మకోత్సాహంతో చెబుతున్నారు.

ఈ సందర్భంలో కేంద్ర వ్యవసాయశాఖకు ప్రణాళికా సంఘానికి, రాష్ట్రాలకు మధ్య ఎక్కడా సయోధ్య కనిపించటంలేదు. వ్యవసాయ కార్యక్రమం విఫలం కావడానికి ఇతరులే బాధ్యులని వీరిలో ఎవరికి వారు అంటున్నారు.

ప్రణాళిక నిర్దుష్టంగా ఉన్నదనీ, వ్యవసాయశాఖ దానిని అమలు చేస్తున్న తీరు మాత్రం లోపభూయిష్ఠంగా ఉన్నదనీ శ్రీ నందా, ప్రణాళికా సంఘంలోని ఆయన సహోద్యోగులు అభిప్రాయపడుతున్నారు. శ్రీ పాటిల్ ఈ ఆలోచనను తిరస్కరిస్తూ, తప్పంతా రాష్ట్రాలదేనని వాదిస్తున్నారు. సాధారణంగా రాష్ట్రాలలో వ్యవసాయ శాఖను రాజకీయ అవసరాలకు వినియోగించుకొనటం జరుగుతున్నది. ఈ శాఖకు సమర్థులైన మంత్రులను నియమించటంలేదు. అయితే విమర్శ వచ్చినప్పుడు మాత్రం ఉదారంగా ధనం కేటాయించటం లేదని మాత్రం ప్రణాళికా సంఘాన్ని నిందిస్తున్నారు.

పరిస్థితి ఇలా ఉన్నప్పుడు నిజంగా ఎవరు నిందార్హులో చెప్పటం కష్టం. ఏమైనప్పటికీ వ్యవసాయరంగంలో ప్రభుత్వం సాధిస్తున్న ఫలితాలు ఎంత నిరాశాజనకంగా ఉన్నాయంటే శ్రీ నందా, శ్రీ పాటిల్‌వంటి సీనియర్ మంత్రులను గూర్చి ఎవరైనా గౌరవభావంతో మాట్లాడకపోతే క్షంతవ్యుడే ననిపిస్తుంది.

* * *

కొన్ని సంవత్సరాలక్రితం శ్రీ నెహ్రూ తాత్కాలికంగా తాము పదవీ విరమణం చేయదలచినట్లు ప్రకటించినప్పుడు, ఆయన మిత్రులు అక్కరాల అడ్డు పడ్డారంటే అతిశయోక్తికాదు. కాని, గతవారం కలకత్తాలో ప్రతిపక్షాలకు చెందిన కొందరు కార్మికులు శ్రీ నెహ్రూను రాజీనామా చెయ్యవలసిందని కోరినప్పుడు కాంగ్రెసువాదు లెవరూ కూడా ఆయనకు అండగా నిలవక పోవటం ఎంతగానో కనిపిస్తుంది. వంటరిగా పోరాటం సాగించవలసి వచ్చింది.

నిజానికి శ్రీ నెహ్రూ తమ భవితవ్యాన్ని గూర్చి చెలరేగిన వాగ్వివాదంలో పాల్గొని, దాదాపు ఆశక్తమైన ఒకానొక ప్రతిపక్షం తాలూకు బాధ్యతా రహితమైన వర్తనానికి సమాధానం చెప్పవలసిందికాదు. తన పార్టీ అనుయాయులు లోక్‌సభలో ఐదుగురు మాత్రమే ఉన్నా, ఇటీవల జరిగిన ఉప ఎన్నికలలో ఒక్కచోట కూడా ఆ పార్టీ విజయం సాధించలేకపోయినా, శ్రీ నెహ్రూ రాజీనామా చెయ్యాలని పి. ఎస్. పి. కార్యకర్త ఎవరైనా కోరడంటే అది రాజకీయ దురహంకారం కాక మరేమీకాదు.

ఈ కోరికవల్ల శ్రీ నెహ్రూ వ్యక్తం చేసిన ఖచ్చితమైన వైఖరివల్ల కనీసం ఒక్క ప్రయోజనం సమకూరింది. అక్టోబరు మాసంనాటికి పదవీ విరమణం చెయ్యాలని ఆయన ఆదుర్దా పడుతున్నారంటూ, గత కొన్ని వారాలుగా ఢిల్లీలో వ్యాపిస్తున్న వదంతులకు, దీనివల్ల అస్కారం లేకుండా పోయింది. పదవీ విరమణం చెయ్యదలచిన ఏ రాజకీయవాది శ్రీ నెహ్రూ మాట్లాడినంత ధాటీగా తన విమర్శకులతో మాట్లాడలేడు.

ఇలాంటి కొంటె ప్రవర్తనానికి ఢిల్లీ చాలా అనుకూలమైన ప్రదేశం. మంత్రివర్గంలో మరికొన్ని "ముఖ్యమైన" మార్పులు జరుగవచ్చునంటూ, ప్రస్తుతం వెలువడుతున్న పలు రకాల వార్తలకు కూడా అంతగా ఆధారాలు కనిపించటంలేదు.

ప్రస్తుతం అందుతున్న సూచనలనుబట్టి కేంద్ర మంత్రివర్గంలో ఆశ్చర్యకరమైన మార్పులు జరిగే అవకాశంలేదు సరికదా, ఈటీవల విశ్రాంతి తీసుకు వచ్చిన తరువాత శ్రీ నెహ్రూ అన్నట్లు, ఆ మార్పులు చెయ్యాలని ఆయన ప్రత్యేకించి తొందరపడటం లేదు. బహుశా ఆయన తమ నిర్ణయాన్ని ఈ మాసాంతంలోగాని, వచ్చేనెల ప్రారంభంలోగాని ప్రకటించవచ్చు.

శ్రీ నెహ్రూ ఈ విషయమై ఇంతవరకూ ప్రాథమికమైన పరిశీలన జరిపారు. ఉదాహరణకు శ్రీ కె.డి. మాలవీయా, హోమీ జహాంగీర్ భాభా, మహమ్మద్ ఇబ్రహీంల నిష్క్రమణంవల్ల ఏర్పడిన ఖాళీలను భర్తీ చెయ్యాలని ఆయన అనుకొనటంలేదు. దీని పర్యవసానంగా వామపక్షానికి చెందిన మరొకరిని కాబినెట్‌లో చేర్చుకునే అవకాశంకనిపించటంలేదు. అదే విధంగా ముస్లింల ప్రతినిధిగా కాబినెట్‌లో చేరవలసిందని ఉపరాష్ట్రపతి డా. జకీర్ హుస్సేన్‌కు లభ్యర్థన వెళ్లనున్నదనటం వెలువడిన వార్త కూడా యథార్థం కాదు.

మంత్రివర్గంలోకొత్తవారినెవరినీచేర్చుకోవటపోతే, శాఖల కేటాయింపులలో మార్పులు తప్పనిసరి కావచ్చు. ఈ సంతర్పంలో కూడా ఇదే మిత్రమైన సూచన లేవీ అందటంలేదు. ప్రస్తుతం శ్రీ టి. టి. కృష్ణమాచారి ఆధ్వర్యంక్రిందఉన్న ఆర్థిక, రక్షణ వ్యవహారాల సమన్వయ శాఖ రద్దు అయ్యే అవకాశం లేదని దాదాపు ఖాయంగానే తెలుస్తోంది. రక్షణ వ్యవస్థలో కూడా పెద్ద పెట్టున మార్పు చేయవలసి వస్తుంది. గనుక ఎన్. సి. సి. విద్యార్థులకు అదనపు మార్కులు ప్రయోజనాన్ని పొందరేదు. గనుక ఎన్. సి. సి. విద్యార్థులలో ఈ సమానతను తొలగించి ప్రొఫెషనల్ కళాశాలల్లో పూర్తిగా ఎన్. సి. సి. విద్యార్థులకు కేటాయించిన సీట్ల శాతాన్ని నిర్ణయించాలి. ఆంధ్రా యూనివర్శిటీలోని ఎన్. సి. సి. విద్యార్థులకు కలిపిన కొన్ని పదుల ప్రొఫెషనల్ కళాశాలలకు విద్యార్థుల సెలెక్షన్ నిమిత్తము తగిన విధానాలు చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(సోమారెడ్డి కంద్రిగ) దువ్వూరు రంగారెడ్డి.

* * *

అమెరికా కొత్త రాయబారి

చెస్టర్ బౌల్స్

జూలై 17-న పదవీ స్వీకారం

అమెరికా కొత్త రాయబారి చెస్టర్ బౌల్స్ ఇండియాకు కొత్తకాదు. బహుకాలంగా ఆయన ఇండియా వ్యవహారాలను సన్నిహితంగా పరిశీలిస్తున్నారు. ఇండియాకు మంచి మిత్రులలో ఆయన ఒకరు.

శ్రీ బౌల్సు పది సంవత్సరాలక్రితం ఇదే పదవిని నిర్వహించి మంచిపేరు తెచ్చుకొని వెళ్లారు. రెండేళ్లు ఇండియాలో రాయబారిగా ఉండి వెళ్లిన అనంతరం వ్రాసిన "ఎంబాసడర్స్ రిపోర్ట్" అనే గ్రంథంలో ఆధునిక భారతావని గురించి సమగ్రంగా వర్ణించారు. ఇండియాలో రాయబారిగా ఉండటం ఒక "ఉద్యోగధర్మం" మాత్రమేకాదనీ "భారతదేశం తమకు రెండవగృహం అయింది" అనే ఆయన ఆ పుస్తకంలో వ్రాసుకొన్నారు. "ఈ మహత్తరదేశంపట్ల ప్రేమాభిమానాలు బాగా పెరిగినవి" అని అందులో చెప్పుకొన్నారాయన.

రాయబారి చెస్టర్ బౌల్స్ అమెరికాకాంగ్రెసు (పార్లమెంటు) సభ్యుడుగా, ప్రభుత్వ వ్యవహారాల నిర్వాహకుడుగా, దూతగా, ఒకప్పటి గవర్నరుగా, బహు గ్రంథకర్తగా, వ్యాపారిగా బహుముఖీనమైన ప్రజ్ఞాధురీణుడు ఇప్పుడు ఇండియాలో రాయబారపదవి స్వీకరించేలోగు ఆయన ప్రెసిడెంటు కెనెడీ అనీ, ఆఫ్రికా, లాటిన్ అమెరికా వ్యవహారాలలో ప్రత్యేక ప్రతినిధిగా పనిచేస్తుండేవారు. ప్రెసిడెంట్ కెనెడీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆయన ప్రభుత్వంలో మొదటి సంవత్సరం బౌల్సు సహోదు విదేశాంగమంత్రి (అండర్ సెక్రెటరీ ఆఫ్ స్టేట్)గా పనిచేశారు

ఇండియా అంటే శ్రీ బౌల్స్‌కి ఎంత అభిమానమో ఆయన సతీమణికీ, వారి ఇద్దరు కూతుళ్లకూడా అంత అభిమానం. శ్రీ బౌల్సు పూర్వం ఢిల్లీలో రాయబారిగా ఉన్నప్పుడు వారి కూతుళ్లు—సింతియా, శారీ—ఇద్దరూ స్కేటింగ్‌మీద స్కూలుకు వెళ్లుతుండేవాళ్లు. వీళ్లు చదువుకొన్న పబ్లిక్ పాఠశాలలో మొత్తం 1300 మందిలో వీళ్లిద్దరే విదేశీ విద్యార్థులు.

సింతియా బౌల్సు తన 19 వ ఏటనే "ఎట్ హోం ఇన్ ఇండియా" అనే పుస్తకం వ్రాసింది. దీంతో ఈ చాలక వేరు అమెరికాలోను, విదేశాలలోనూ బాగా తెలిసిపోయింది. ఇండియాలో తన తలిదండ్రులతోనే గడిపిన ఆ రెండేండ్ల జీవితానుభవాలను ఆమె ఆ పుస్తకంలో హృద్యంగమంగా వర్ణించింది.

ఇటీవలనే ఈమె మద్రాసులో ఒక సంవత్సరంపాటు ప్రపంచ ఆరోగ్యసంస్థ పనుపున వచ్చి పబ్లిక్ హెల్త్ నర్సుగా పనిచేసింది. ఇప్పుడు అమెరికాలో పబ్లిక్ హెల్త్ న

చైనా రష్యా వివాదం:

మాస్కోలో తిరిగి వృథా మంతనాలు

పెకింగ్‌పై 'ప్రావ్దా' నిశితవిమర్శ

మాస్కో, జూలై 15: రష్యా-చైనా సిద్ధాంత వివాదంలో తిరిగి ఉభయదేశాల ప్రతినిధులమధ్య నేడు మంతనాలు ప్రారంభమైనాయి. కాని ఇవి సఫలం అవుతాయని ఎవ్వరూ అనుకోడం లేదు. ఇవ్వాళ్ళ 'ప్రావ్దా' చైనా వాదాన్ని ఖండిస్తూ ఇంకో వ్యాసాన్ని ప్రచురించింది. నిన్న చైనాను విమర్శిస్తూ ఒక బహిరంగ లేఖ ప్రకటింపబడింది. అయితే చైనా పత్రికలు ఈ అంశాలను ఇంకా ప్రకటించలేదు.

కాని చైనా కమ్యూనిస్టుపార్టీ పత్రిక పీపుల్సు డెయిలీ విద్రోహపు టిటో ముఠానను, మాస్కో మంతనాలను భగ్నంచేయడానికి వారు చేస్తున్న ప్రయత్నాలను ఖండిస్తూ ఒక పెద్ద సంపాదకీయం ప్రచురించింది. ఈ ముఠా రష్యా చైనా ఐకమత్యాన్ని భగ్నంచేయడానికి యత్నిస్తున్నట్లు నిందించింది.

ఈ వ్యవహారం అంతా ఇట్లా విపరీత స్థితిలోకి పడటం చూచి పాశ్చాత్యరాజ్యాల పరిశీలకులు ఈ మంతనాలు ఏక్షణంలోనైనా భగ్నం కావచ్చునని అనుకుంటున్నారు.

ఇవ్వాళ్ల 'ప్రావ్దా' చైనాను ఒక సంపాదకీయంలో పూర్తిగా కడిగివేసింది. "తామే ఈ తగాదాను ప్రారంభించింది; తామే దానిని వృద్ధిపరుస్తున్నది" అని చైనాను 'ప్రావ్దా' విమర్శించింది.

ప్రావ్దా ఇంకా ఇట్లా వ్రాసింది మొదట్లో చైనా రష్యాల సంబంధాలు బాగానే వున్నాయి. తర్వాత తర్వాత చైనా సోషియల్ కమ్యూనిస్ట్ పార్టీ వైఖరిని తుదకంగా విమర్శిస్తూ వచ్చింది. ఇప్పుడు చైనా నాయకులు అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో సోషలిస్టు రాజ్య మండలిలో ఐకమత్యాన్ని పాడుచేసుకోడానికి నడుం కట్టుకున్నారు. వారి మాటలు చేతలు ఆఖరికి సిద్ధాంతాన్ని గూర్చి వ్యాఖ్యానాలు అన్నీ, ఇందుకు అనుకూలంగా మెహరించబడు తున్నాయి,"

చైనా నాయకులు అమిత్ర వర్గాలను పురస్కరించుకొని, రష్యా విధానాలను, ఉద్దేశాలను ఆ నాయకులు వికృతభాషలో వ్యాఖ్యానిస్తూ, ప్రచారం చేస్తూవుండటాన్ని చూచి, జూన్ 14 నాటి చైనా ఉత్తరాన్ని తాత్కాలికంగా చేయటం ఛకుండా ఆపడంపై వ్యాఖ్యానాలు లేకుండా చూచి రష్యా నిన్నటి బహిరంగ లేఖను ప్రకటించింది, ఈ సంపాదకీయంలో ప్రావ్దా వ్రాసింది.

అందులో సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ఇంకా ఇట్లా వ్రాసింది:

"ఈ వివాదంలో రష్యా ప్రదర్శిస్తున్న ఓర్పును చైనా నాయకులు బలహీనతక్రింద జమకడుతున్నట్లు కన్పిస్తున్నది. ఈ తగాదా వృద్ధికాకుండా మూడాలని రష్యావడుతున్న తాపత్రయాన్ని సరిగ్గా గ్రహించక, తమ అభిప్రాయాలను చేయు సోవియట్ ప్రజలకు తెలియకుండా వుంచాలని ప్రయత్నిస్తున్నట్లు చైనా ఆరోపిస్తున్నది.

"చైనాతవచిన వివాదాన్ని పరిష్కరించుకోడానికి ఎన్నివిధాలుగా ప్రయత్నించాలో, అన్నివిధాలుగాను రష్యా ప్రయత్నం చేసింది. ఈ తగాదా ఒక్క రష్యాలోనే చైనా పట్టుకోలేదు అక్కిన అన్నిదేశాల కమ్యూనిస్టుపార్టీ లలోను పాటు కుంది. ఈ తగాదా సర్దుబాటు కావడం కోసం రష్యా గట్టి ప్రయత్నం చేసింది.

"కాని చైనా నాయకులు సమష్టి యోగక్షేమాలను ఎంతమాత్రం ఖాతరుచెయ్యలేదు. ఆ యోగక్షేమాల సంగతిని దిగ్భ్రాంతికారుగు. తప్పుడువంత వదిలపెట్టక, మార్క్సిస్టు-లెనినిస్టు పార్టీలలో తన అభిప్రాయ భేదాలను, తగాదాలను మరీ అధికము, తీవ్రము, చేసుకోడం మొదలుపెట్టారు.

"ఈ అభిప్రాయ భేదాలు యుద్ధము-శాంతి, సోషలిస్టు ఉద్యమాభివృద్ధి-దాని భూమిక, వ్యక్తిపూజ దానికి సంబంధించిన సమస్యలు, అంతర్జాతీయ కార్మికవర్గం పోరాటం; జాతీయ నిముక్తి పోరాటాలు మొదలైన వాటికి సంబంధించి వచ్చాయి.

"ఇందులో యుద్ధము-శాంతి సమస్య అతి తీవ్రమైనది. ఈ సమస్య పాత ప్రమాణాలతో సరిమూడేదుకు లేదు.

"ఇప్పుడు మానవలోకం ఎదుర్కొంటున్న సమస్య ఇది. యుద్ధమా?-శాంతియుత సహజీవనమా?

"ఇక్కడవున్న విషయాన్ని మధ్యవరచి పీలులేదు.

"నింగా ఇప్పుడు కొత్తయుద్ధాన్నే ప్రారంభించాస్తే, అది విధిగా అణ్వస్త్రయుద్ధం అవుతుంది.

"కొట్టుకొలది ప్రజలకు వినాశనాన్ని, మృత్యువును తెచ్చిపెడుతుంది.

"కిష్యా యేమి ఇతరదేశాల కమ్యూనిస్టు పార్టీలేమి, ఈ పరిస్థితిని గూర్చి సమచిత్తంతో ఆలోచించాయి.

"యుద్ధాన్ని, ప్రస్తుతంవున్న పరిస్థితులలో, నివారించడం సాధ్యమేనన్న నిర్ణయానికి వచ్చాయి.

"ఈ పరిస్థితిలో కమ్యూనిజం యొక్క సమిష్టి నాయకత్వం అత్యవసరమైన కర్తవ్యం.

"అది శాంతికొరకు, ప్రజాస్వామ్యం కోసం, జాతీయ స్వాతంత్ర్యం కోసం, సోషలిజంకోసం పోరాటం సాగించడం.

"ఇట్టి ప్రధాన సమస్యలలోనే చైనా కమ్యూనిస్టుపార్టీ తప్పుడు అభిప్రాయాలను పెంచుకున్నారు అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ సమైక్యత కోసం, ఆ అభిప్రాయాలతో, పని చేస్తున్నారు.

"దాని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ శాంతి కోసం, ప్రజాస్వామ్యం కోసం, జాతీయ స్వాతంత్ర్యం కోసం సోషలిజం కోసం, మార్క్సిజం-లెనినిజం విజయం కోసం ఇతర కమ్యూనిస్టు పార్టీలతో తన సంబంధాలను దృఢం చేసుకుంటూ పోరాటం సాగిస్తుంది."

భారతదేశంలో 60 రోజుల పర్యటనకుగాను అమెరికా, యూరపులనుంచి వచ్చిన 34 మంది మహిళలు 24 మంది పురుషులు జులై 12 న ఢిల్లీలో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌ను కలుసుకున్నారు. వీరు అజంతా, ఎల్లోరా, ఖజురహో, తాజ్‌మహల్ దర్శిస్తారు.

వాతావరణ వివరాలు సేకరించే విమానం

ఢిల్లీనగరంపై ప్రధాని నెహ్రూ పరిశీలనాయానం

న్యూఢిల్లీ, జులై 15: ప్రధానమంత్రి నెహ్రూ నేడు అమెరికా వాతావరణపరిస్థితులకు విమానంలో ఢిల్లీ నగరంపై విహరించారు. ఢిల్లీ నగరంపై విహరిస్తూ, అందులోని యంత్రాలు వాతావరణ వివరాలను ఏవిధంగా సమకూరుచేసేదీ వీక్షించారు.

రవాణా, కమ్యూనికేషన్లు మంత్రి జగ్జీవన్ రాం, రక్షణ మంత్రి చవన్, శ్రీమతి ఇందిరాగాంధీకూడా ముప్పావు గంటసేపు జరిగిన ఈ విమానయానంలో పాల్గొన్నారు. అమెరికా, భారతీయ ప్రతినిధులు వారికి ఆయా యంత్రాలు పనిచేసే తీరును వివరించారు.

ఒటుంటి విమానాలు నాలుగు మొన్న మే 1 నుంచి భారత మహాసముద్రంమీద విహరిస్తూ వాతావరణానికి సంబంధించిన వివరాలను సేకరిస్తున్నాయి.

ఈ విమానం 23 వేల అడుగుల ఎత్తున ఎగరగలదు. తుపానులోకి కూడా చొరుచుకుపోయి, అంశాలు సమోదు చేయగలదు. ఈ యానం 5000 అడుగుల ఎత్తున మాత్రమే జరిగింది.

ప్రధాని ప్రభృతులు క్రిందికి దిగిరావటంతోటే, పత్రికావిలేఖరులు శ్రీ నెహ్రూవద్దకు వెళ్ళి 'వర్షాలు ఎప్పుడు ప్రారంభమవుతాయంటారు,' అని అడిగారు.

అందుకు ఆయన చిరునవ్వుతో, 'మబ్బులు పట్టాయి. వర్షాలుకూడా వస్తాయనే అనుకొంటున్నాను' అన్నారు ఈ యానం ఆసక్తికరంగా ఉన్నదని కూడా శ్రీ నెహ్రూ అన్నారు.

వాతావరణ కేంద్రాల పరిశీలన ప్రకారం ఢిల్లీలో వర్షాలు ప్రారంభం అయినట్లే. కాని ఒక్క జల్లుకూడా పడకపోవటం వాతావరణ శాస్త్రజ్ఞులను తికమక పెడుతోంది.

ఈ విమానంలో ఒక లాంగ్‌రేంజి రాడార్ వుంది. ఇది మబ్బులలో నీరువున్నదీ లేదీ కనిపెడుతుంది. ఒక డాప్లర్ రాడార్ వుంది. అది గాలి ఏదిశగా ఎంతవేగాన వీస్తున్నదీ లెక్కవేస్తుంది. గాలి ఒత్తిడి, అందులో వేడిమి, తేమ ఎంతెంత వున్నదీ కొలిచే యంత్రాలు కూడా వున్నాయి.

చైనా తీవ్ర అధిక్షేపణ

భారత్ విమానాలు 17 సార్లు అతిక్రమించాయి

పెకింగ్, జులై 15: ఏప్రిల్, మే, జూన్‌నెలల్లో భారత విమానాలు 17 సార్లు తమ అంతరిక్షపు సరిహద్దులు దాటివచ్చి అతిక్రమించాయంటూ చైనా "తీవ్ర అధిక్షేపణ" పంపిందని నవచైనా వార్తాసంస్థ ఇవాళ వెల్లడించింది.

ఈ అధిక్షేపణ పత్రంపై జులై 12 వ తేదీ ఉందటు, భారత విమానాలు బాహాటంగా ఇలా చైనా భూభాగంలోకి చొచుకొనిరావడం చూస్తే ఉపశమించిన సరిహద్దు పరిస్థితిని చక్కబరచటానికి బదులు, కావాలని బుద్ధిపూర్వకంగా కొత్త ఉద్రిక్త స్థితిని సృష్టించాలని భారతదేశం ప్రయత్నిస్తున్నట్లుగా ఉంది" అని చైనా ఈ పత్రంలో హెచ్చరించింది.

భారత విమానాలు చైనా చౌకీ స్థావరాలపై వందయాలుగా విహరించాయని, గస్తీ కోసమని టిబెట్, సింకియాంగ్‌లో విశాల ప్రాంతాలపై విహరించాయని, వాటిల్లో కొన్ని 80 మైళ్లవరకూ లోపలకు వచ్చాయని చైనా ఆరోపించింది.

బ్రహ్మపుత్ర వరదలు

గౌహతి, జులై 14: బ్రహ్మపుత్రదాని ఉపనదులు వర్షాల మూలంగా తిరిగి ఉధృతంగా పొంగుతున్నాయి. కొన్ని చోట్ల గ్రామాలకు వరద ముంపుగూడా సంభవించింది.

కలకత్తా, జూలై 15: పశ్చిమబెంగాల్ శాసనసభ నల్లబుడుతు సమావేశాల నేడిపట ప్రారంభమైంది, 5 వ ఇటీవల మరణించిన సహాయమంత్రి, శ్రీమతి రాధారాణి మహతాబ్ స్మృతికి గౌరవ మూచకంగా కార్యకలాపాలేవీ సాగించకుండా సమావేశాన్ని వాయిదావేశారు.

ప్రభుత్వ కార్యాలయాలలో కాగితాల కదలిక

ప్రధాన కార్యదర్శి శ్రీ పాయ్ అనుభవాలు · విజయవాడ ఎన్. జి. ఓ. సభలో వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జులై 14: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి ఎం. పి. పాయ్ ఇక్కడ జరిగిన రాష్ట్ర ఎన్. జి. ఓ. ల సభలో ప్రసంగిస్తూ, ప్రభుత్వ కార్యాలయాలలో కాగితాల కదలిక ఎంత మందకొడిగా వుందో వివరించడానికి తన స్వానుభవాలను కొన్నింటిని వివరించారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయి మాట్లాడుతూ ఇలా అన్నారు: జాయింట్ స్టాప్ కౌన్సిల్స్ ఎంతో ఉపయుక్తమైన పని చేసింది. దీనివల్ల ఉద్యోగుల సమస్యలు అధికారులకు, ప్రభుత్వ సమస్యలు ఉద్యోగులకు అవగతం కావడానికి ఎంతో అవకాశం ఉంది. సర్వీసు నిబంధనలు మున్నగు వాటికి సంబంధించిన యూనియన్ మంచిపని చేసింది. ప్రభుత్వ యంత్రాంగం కట్టుదిట్టంగా పనిచేయడాన్ని గురించి జాయింట్ స్టాప్ కౌన్సిల్ రెండు సంవత్సరాలనుంచీ అసలు చర్చించకపోవడం విచారకరం. ప్రజలు వ్యవహరించే తీరుమబట్టి ఏ దేశంలో నయినా సివిల్ ఉద్యోగి సంచరిస్తాడు. ఎవరికి వారు శిక్షణ కోడ్‌లను రూపొందించుకోవాలి.

ఉద్యోగుల ప్రవర్తనా నిబంధనలను ప్రభుత్వం రూపొందించడం ఉండకూడదు. ఈ యూనియన్ నిబంధనల మాదిరిగా వారే వాటిని తయారుచేసికొని, క్రమశిక్షణతో వ్యవహరిస్తూ ఉన్నత ప్రమాణాలను అందుకోవాలి.

జీవిత ప్రతిరంగంలోను నేడు అత్యంత తీవ్ర పరిస్థితి ఏర్పడింది. దారిద్ర్యం నిరక్షరాస్యత మున్నగు వాటిపై మనం జరుపుతున్న యుద్ధం చైనా దాడికన్న తీవ్రమైనది. సమర్థవంతంగాను, శీఘ్రంగాను పనులు జరగటానికి అనువయిన పథకాలను వారే రూపొందించవలసి ఉన్నది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నా భూమికట్టా రావడానికి 18 నెలలు పట్టింది. ఇక సామాన్యుల గతి ఏమిటి? నేను ప్రతి ఏప్రిల్ నెల ప్రారంభంలో నాలదాయపు పన్నుని చేరక పంపుతూండగా, రెండు సంవత్సరాలుగా నా రాబడి పన్ను బకాయి ఉన్నదని ఆఫీసు నుంచి ఉత్తరం వచ్చింది. ఈ లోపాలు ఎక్కడున్నవో తెలిసికొని, వాటిని సరిదిద్దాలి. కాగితాలను నిర్జీవమైన వాటిగా కాక వాటివెనుక మనుష్యులు వేచి ఉన్నారని గ్రహిస్తే కాగితాలు శీఘ్రంగా కదులుతాయి. ప్రభుత్వంలోని ప్రతిశాఖలోనూ అనవసర పనులు ఎన్నో ఉన్నాయి. వీటిని తగ్గిస్తే పనిభారం ఎంతో తగ్గుతుంది. ఇది వరలో ఒకరి టి. ఏ. లేదా జీతం బిల్లు పాస్ కావడానికి 105 సార్లు అది తిరగవలసి వచ్చేది. ఇప్పుడు దీనిని 27కు తగ్గించాం. దీనివల్ల పని చురుకుగా సాగుతోంది.

గెజిటెడ్, నాన్‌గెజిటెడ్— పదాలకు పెద్ద తేడా ఏమీలేదు. గెజిటెడ్ ఉద్యోగుల బదిలీలు గెజిట్స్‌లో ప్రచురణ కావడం, వారి జీతాలను వారే చేయడం మినహా తేడా ఏమీ లేదు. నాన్ గెజిటెడ్ ఉద్యోగుల బాధ్యత తక్కువ ఏమీ కాదు. గెజిటెడ్ వారికన్నా.

ఆప్తోన సంఘాధ్యక్షుడు శ్రీ జె. బి. రాజారావు మంత్రికి స్వాగతం చెబుతూ, అవసర వస్తువుల ధరలన్నీ పెరిగిపోతున్న దృష్ట్యా, కరువుభత్యాన్ని తగినంతగా పెంచడంద్వారా ప్రభుత్వం తన ఉద్యోగులకు త్వరలో సహాయం చేస్తుందని ఆశిస్తున్నామన్నారు. రాష్ట్ర ఎన్. జి. ఓ. సంఘ సభ్యులు జాతీయ రక్షణ నిధికి రు 5 లక్షలకు పైగా విరాళమిచ్చారని, చాలా మంది సైన్యంలో చేరుటకు ముందుకొచ్చారని, యుద్ధరంగానికి పోయేందుకు మరికొందరు సిద్ధంగా ఉన్నారని అన్నారు. గృహ నిర్మాణము, జీవిత భీమాలను రెంటిని కలుపుతూ 1958లో పేకమిటీకి సమర్పించిన పథకాన్ని ప్రభుత్వము ఆమోదిస్తే, ఉద్యోగులకు పలువిధాల అది సత్ఫలితాలనిస్తుందని, ఉద్యోగికి సెలవు మంజూరు చేయడం సాధ్యపడనప్పుడు, ఆ సెలవుకాలములో ఉద్యోగి తీసుకునే జీతంలో సమానంగా ఆ ఉద్యోగికి 'సెలవు బోనసు' ఇచ్చే పద్ధతిని అమలు జరిపితే ఉద్యోగుల న్యాయమైన హక్కులను సంరక్షించినట్లవుతుందనీ శ్రీ రాజారావు అన్నారు.

రాష్ట్ర సంఘాధ్యక్షుడు శ్రీ శ్రీరాములు మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రణాళికను అమలుపరచేవారికి మధ్య సమన్వయం ఉండాలన్నారు.

సహకార సంఘాల స్థానంకు కరువుభత్యం హెచ్చింపుకు మారుగా తీసుకోలేదంటూ, ఇది 30 వేల మంది ఉద్యోగులకు మాత్రం సంబంధించిందనీ, ఉత్పత్తిదారునికి, వినియోగదారునికీ మధ్య ఉండే మనుష్యులను ఈ సంఘాల ద్వారా నిర్మూలించలేదనీ అన్నారు. కొంతమంది టోకు వర్తకులు తక్కువ ధరకు సరకులను అమ్మితే తాము సరకు ఇవ్వబోమంటున్నారన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా ప్రభుత్వోద్యోగులు సోషలిజాన్ని సాధించాలన్న పట్టుదలతో ఉన్నారనీ, సంఘవిద్రోహశక్తులను ఎదుర్కొనడంలో ప్రజల సహకారాన్ని పొందే పథకాలను ప్రభుత్వం రూపొందించవలసి ఉన్నదనీ అన్నారు. ధరల పెరుగుదలవల్ల నిర్బంధ పొదుపు విధానం వల్ల తమ ఆదాయాలు కొంత పెరగాలని ఉద్యోగులు కోరుతున్నారు. దేశ శ్రేయస్సుకు కృషిచేస్తున్న ఉద్యోగులను కూడ ప్రణాళికలో భాగంగా పరిగణించవలసిందిగా ఆయన ప్రభుత్వాన్ని కోరుతూ, తమ భత్యం పెంచాలన్న కోర్కెను వారు తప్పనిసరిగా ఆర్థిక మంత్రి ముందు పెట్టవలసి వచ్చిందన్నారు. ఆర్థికమంత్రి తమ పరిస్థితిని అవగతం చేసుకొని కొంత ఉపకారం చేయగలరనే ఆశిస్తున్నా మన్నారు.

శ్రీశైలం ప్రాజెక్టు ఇంజనీరుకు విందు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 15 శ్రీశైలం ప్రాజెక్టు సిబ్బందికి సూపరింటెండింగ్ ఇంజనీరు, శ్రీ వాసుడ్డి సూర్యనారాయణ తమ పదవీస్వీకారంచేసిన సందర్భంలో శనివారం సాయంత్రం శ్రీశైలం దేవస్థానం సత్రంలో ఒక అల్పాహారవిందు చేశారు. ఈ ఉత్సవానికి దేవాదాయశాఖ కమీషనరు శ్రీ పెద్దిరెడ్డి అధ్యక్షత వహించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, శ్రీ సిరాప్పామి స్వాగతం యిచ్చారు. శ్రీ లక్ష్మయ్య సూర్యనారాయణగారి పాజన్నాన్ని దేవస్థానం అధికారులకు ప్రాజెక్టు అధికారులకు అంటున్న సహకార సామరస్యాలను వివరించారు. శ్రీ సూర్యనారాయణ సిబ్బంది ఒక పవిత్రమైన కార్యనిర్వహణలో ఉన్నారని, అట్టి వారికి లేదారో ఒక చైతన్యం, ఉన్నత పాశక్తిగా రావలసివున్నదని, అనారోగ్య అలవెన్సు గూడా రాగలదని ఆశిస్తున్నామని, కష్టనష్టాలను భరించి దేశసేవ దృష్టిలో అంతకంటే పనిచేయాలన్నారు. సిబ్బంది కష్టనిష్ఠురాలు ప్రభుత్వం గమనించి తగు సౌకర్యాలు చేయగలదని ఆశిస్తున్నామనారు.

వేంకటేశ్వర యూనివర్సిటీ: బి. ఎస్‌సి. (2) ఫలితాలు

తరువాతి, జూలై 15: గత ఏప్రిల్ మాసంలో జరిపిన బి. ఎస్‌సి. (అగ్రికల్చర్) డిగ్రీ రెండవపరీక్షలో క్రింది నంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు.

పూర్తిపరీక్ష పాసైనవారు: 78 79 83 84 86 87 89 93 టు 98 100 టు 103 5 7 టు 10 12 టు 16.

అ గానమీలో: 77 82 85 90 టు 92 104 మరియు 6

అగ్రికల్చరల్ బాటనీలో: 77 80 82 85 88 90 టు 92 మరియు 106.

అగ్రికల్చరల్ కెమిస్ట్రీలో: 104 మరియు 11.

అగ్రికల్చరల్ జువాలజీ, ఎంటమాలజీలో: 77 80 82 85 90 టు 92 మరియు 104.

అగ్రికల్చరల్ ఇంజినీరింగ్ (సివిల్)లో: 77 82 85 90 టు 92 మరియు 106.

పశుగణాభివృద్ధి, హైజీన్ 77 80 82 85 88 90 టు 92 99 104 మరియు 106.

81 వ నంబరుగల అభ్యర్థి పరీక్షా ఫలితము తర్వాత ప్రకటించబడును.

హైదరాబాదు, జూలై 15: వాంపల్లిలో ఒక హోటలు కు ఎదురుగా ఉన్న గదిలో నిన్న 'రమ్మీ' ఆట బోరున సాగుతున్నప్పుడు పట్టణ పోలీసులు దాడి జరిపి 16 మందిని అరెస్టు చేశారు. రు 412 ల నగదును స్వాధీనం చేసుకున్నారు.

రాజధాని వార్తలు

ముఖ్యమంత్రికి సమర్పించిన కానుక

వినియోగం విషయమై స్వర్ణోత్సవసంఘ చర్చ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 14: ముఖ్యమంత్రికి వారి స్వర్ణోత్సవాల సందర్భంలో కానుకగా సమర్పించిన లక్షరూపాయల వర్తమాన నిధినియోగం చేసే విషయమై పరిశీలించేందుకు డా॥ ఎన్. సంజీవరెడ్డి స్వర్ణోత్సవాల నిర్వహణ సంఘం త్వరలో ఇక్కడ సమావేశ మవుతోంది.

తమకు కానుకగా సమర్పించబడిన మొత్తాన్ని శ్రీ సంజీవరెడ్డి ప్రశస్తయోగం కోసం ఉత్సవ నిర్వహణ సంఘం అధ్యక్షుడు డా॥ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్యకు తిరిగి ఇచ్చి వేశారు.

రాజధానిలో అఖిల భారత నృత్య సదస్సు

ఆంధ్ర ప్రాంతాలలో క్షేత్రయ్య ఉత్సవాలు

హైదరాబాదు, జులై 15: నవంబరు 1 వ తేదీనుండి 10 రోజులపాటు హైదరాబాదులో అఖిలభారత నృత్య సదస్సు జరుగుతుందని ప్రకటింపబడింది. సదస్సు ఇవటి రవీంద్రభారత జాతీయ నాటక మందిరంలో జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ దీనికి ఆధ్వర్యం వహిస్తున్నది.

వివిధ శాస్త్రీయ, జానపద నృత్యాలలో పేరు ప్రఖ్యాతులు పొందిన కళాకారులు, సమూహ బృందాలు సదస్సులో పాల్గొంటారు. తమ ప్రత్యేక నాట్యపద్ధతుల్లో నృత్య ప్రదర్శనలిస్తారు.

అకాడమీ ఆగస్టు 11 నుండి 17 వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలలో శ్రీ క్షేత్రయ్య త్రైశత జయంత్యుత్సవాన్ని జరుపుతుంది. ఉత్సవాలను ఆగస్టు 11 వ తేదీన క్షేత్రయ్య జన్మస్థానమైన మువ్వలో అధికార పూర్వకంగా ప్రారంభిస్తారు.

అకాడమీ ఈ ఉత్సవాలు జరిపే ఇతర స్థలాలు విజయవాడ, ఏలూరు, కాకినాడ, చిత్తూరు, హైదరాబాదు.

అకాడమీ ఈ ఏడాది రాఘవవర్ధంతిని జరపటానికి వివరాలను రచించే ఉపసంఘాన్ని నియమించింది.

మూడునెలల కొకసారి ప్రచురింపబడుతున్న పత్రిక నాట్యకళను మాస పత్రికగా హైదరాబాదు కార్యాలయంనుండి తీసుకునిరావటానికి అకాడమీ నిశ్చయించింది. ఇంతవరకు ఈ పత్రిక విజయవాడనుండి ప్రచురింపబడుతున్నది.

రాష్ట్రసాహిత్యఅకాడమీ సర్వప్రతినిధి మండలి

ప్రాతినిధ్యంకోరే సంస్థలకు సూచనలు

హైదరాబాదు, జులై 14: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ నిబంధనావళిలోని 12 వ అధికరణం, 4 వ సబ్‌సెక్షన్ అనుసరించి 1964-67 మధ్యకాలానికి నిర్వాటు కానున్న మూడవ వర్ష ప్రతినిధిమండలిలో ప్రాతినిధ్యంకోరే సాహితీసంస్థలు ఆగస్టు 31 వ తేదీలోగా దిగువ వివరాలు అందజెయ్యాలని అకాడమీ కార్యాలయం ప్రకటించింది.

ఏ సాహిత్య సంస్థనైనా అకాడమీకి అనుబంధసంస్థగా గుర్తించే విషయంలో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యనిర్వహణ మండలి నిర్ణయమే తుదినిర్ణయం అవుతుంది.

ప్రాతినిధ్యం కోలే సంస్థలు దిగువ వివరాలు తెల్పాలి. సంస్థ పేరు, చిరునామా, అది నెలకొల్పబడిన తేదీ, ప్రచురణలు, సాహిత్యకృషి, కార్యక్రమం ఈ వివరాలతోపాటు సంస్థకు కార్యాలయం నిబంధనావళి, సభ్యత్వం మొదలైన హంగులు ఉన్నదీ లేనిదీ, సభ్యమైన కార్యనిర్వహకవర్గం. సర్వప్రతినిధిమండలి. నిర్వాహకులనదీ లేదీ, దాని తాలూకు ఆయవ్యయాల లెక్కలు క్రమబద్ధంగా నిర్వహించి, ఏటా ఆడిట్ చేయిస్తున్నదీ లేనిదీ, ప్రజాసంస్థల చట్టంక్రింద దానిని నమోదుచేయించిందీ లేనిదీ నమోదు చేయించకపోతే అకాడమీకి అనుబంధసంస్థగా గుర్తించబడిన ఆరు మాసాలలోగా అట్లా నమోదు చేయించటం నిర్వాహకులకు సమ్మతమో, కాదో కూడా తెల్పవలసి ఉంటుంది.

మహబూబ్ నగర్ జిల్లా విద్యాసంస్థల పరిశీలన

అధికారుల పర్యటన

హైదరాబాదు, జులై 14 మహబూబ్ నగర్ జిల్లాపరిషత్ అధ్యక్షుడు, శ్రీ కె. రామచంద్రారెడ్డి, సహాయ కార్యదర్శు, శ్రీ వీ. వెంకటేశ్వర్లు, శ్రీ వి. పి. రాఘవాచారి ఎం. ఎల్. సి., డి. ఇ. ఓ. శ్రీ కె. కిష్టమాచారి జిల్లాలోని విద్యాసంస్థలను పరిశీలించే నిమిత్తం 10 రోజుల పర్యటన కానున్నారు.

పర్యటన జులై 8 వ తేదీన ప్రారంభమయ్యింది. జెడ్చర్ల, బుజనేపల్లి, లేపల్లి, ఆత్మకూరు, మనూర్ బ్లాకులను సర్వేచేస్తారు.

పర్యటన సమయంలో ఉపాధ్యాయుల సేవా నిబంధనలతోసహా విద్యాభ్యాసానికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సకలించడానికి ప్రశ్నావళిపత్రాలు ముద్రించి తయారుచేశారు.

జిల్లాలోని ప్రాథమిక, సెకండరీ, సాంఘిక విద్యా ప్రమాణాలను గురించి పరిశీలన జరిపి నివేదించడానికి బిల్డింగ్ బ్లాక్ మార్పులో శ్రీ వి. పి. రాఘవాచారి ఎం. ఎల్. సి; అధ్యక్షతన ఒక ఉపసంఘాన్ని నియమించింది.

స్వర్ణకారుల సమస్యలు

శ్రీ మొరార్జీకి శ్రీ వై. ఎస్. రావు విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 14: బంగారం, వెండి పనివారి సంఘాధ్యక్షుడు, శ్రీ వై. ఎస్. రావు నిన్న రాజభవన్‌లో కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్‌ని కలుసుకుని వారికి గరుకోగురైన స్వర్ణకారుల సమస్యలను విన్నవించారు.

స్వర్ణకారులు పునరావాసానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంపిన పథకాన్ని త్వరలో మంజూరు చేయవలసిందిగా శ్రీ రావు కేంద్రమంత్రిని కోరారు. స్వర్ణకారులు పిల్లలకు ఉచితంగా పాఠ్యపుస్తకాలను పంచిపెట్టే విషయాన్ని కూడా వారు చర్చించారు.

ఢిల్లీని చేరుకున్న వెంటనే తాము విషయాలను పరిశీలిస్తామని శ్రీ మొరార్జీ హామీయిచ్చారు.

రాష్ట్రప్రభుత్వం మంజూరుచేసిన వివిధ ప్రతిపాదనలను అమలు చేయటంలో జరుగుతున్న జాప్యాన్నికూడా వారు శ్రీ మొరార్జీ దృష్టికి తెచ్చారు.

కేంద్రమంత్రి స్వర్ణకారులకు తమహృదయపూర్వక సహాయం ఉంటుందని తెల్పారని తెలుస్తున్నది. అయితే సువర్ణ నియంత్రణ ఉత్తర్వును తొలగించటం ఉండదని స్వర్ణకారులు కొత్త పరిస్థితులకు సర్దుకోవాలని అన్నారు. స్వర్ణకారుల పునరావాసానికి తక్షణం చర్యలు తీసుకోవలసిన ఆవశ్యకతను తాము ముఖ్యమంత్రికి నొక్కి చెబుతామని వారుతెల్పారు.

జాదవ్ కార్యకలాపాలు: ప్రత్యర్థివర్గ వివరణ

హైదరాబాదు, జులై 15: ఆంధ్రకాంగ్రెసు ఎన్నికోద్యోగి శ్రీ తులసీదాస్‌జాదవ్ కార్యకలాపాల సమీక్షచేయడానికి ఒక పరిశీలక దళం రావడంగాని, జిల్లాఎన్నికోద్యోగుల మార్చడంగాని జరగబోవడంలేదని, ఇవన్నీ అధికారవర్గం వారి ప్రచారమేనని ప్రత్యర్థివర్గ నాయకులొకరు చెప్పారు. జిల్లానుంచేగాక రాజధాని నుంచికూడా సభ్యత్వజాబితాలను అధికారవర్గం వారు చూపించ నిరాకరిస్తున్నారని, స్వేచ్ఛాయుతమైన వ్యాయమయిన ఎన్నికలు జరుగకుండా ఎన్ని మెలికలు, ముళ్లుచేయాలో అన్నీ అధికారవర్గంవారు చేస్తున్నారని ప్రత్యర్థివర్గ నాయకులొకరు ఇవాళ చెప్పారు.

కమ్యూనిస్టుల నిజాయితీపై జనసంఘ్ సంశయం

హైదరాబాదు, జులై 14: వెనకటి కమ్యూనిస్టు నాయకులు ప్రవర్తించిన తీరును బట్టి ఘాస్తే నేడు ప్రభుత్వానికి మద్దతు నిస్తూ కమ్యూనిస్టుపార్టీ చెబుతున్న మాటలను నమ్మే వీలులేదని జనసంఘ్ ప్రాంతీయ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ జి. ఎం. శాకూర్ ఖైరతాబాదులో జరిగిన బహిరంగ సమావేశంలో మాట్లాడుతూ చెల్లడిచేశారు.

శ్రీ చంద్రలాల్ విజయార్జీయ, డా. ఎల్. వి. ఎస్. శర్మ శ్రీ ప్రేంకుమార్ తదితరులు ప్రసంగించారు.

జనసంఘ్ ప్రాంతీయాధ్యక్షుడు శ్రీ వి. లక్ష్మీనారాయణ అధ్యక్షతవహించారు.

ప్రభుత్వం తన నడతతో ఆత్మసమర పరిస్థితిని నవ్వులపాలు చేస్తున్నదని వారు విమర్శించారు. ప్రభుత్వం నిర్బంధ డిపాజిట్ పథకాన్ని తొలగించాలని వారు కోరారు.

కార్మిక తగాదాల పరిష్కారం

నందా సూచనకు గురుమూర్తి సమర్థన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జులై 14: ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలలో పనిచేయగాదాలను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించడానికి క

కృష్ణాజిల్లా హరిజన హాస్టళ్లు :

హైస్కూలువిద్యార్థులసీట్లు కాలేజీవిద్యార్థులకు కేటాయింపు

సంరక్షకులసంఘం ఆందోళన

బందరు, జూలై 15 : కృష్ణా జిల్లాలో ప్రభుత్వ అధ్యర్యం లోని హరిజన, వెనుకబడిన విద్యార్థుల హాస్టళ్ళలో హైస్కూలువిద్యార్థులసీట్లను కాలేజీ విద్యార్థులకు కేటాయిస్తున్నందున, సాధారణంగాపాస్‌మార్కులువచ్చిన హైస్కూలు విద్యార్థులకు సీట్లు దొరకక వారి తలిదండ్రులు ఎన్నో బాధలు పడుతున్నారు.

కృష్ణాజిల్లాలో ప్రభుత్వానికి చెందిన పరిధిలో వెనుకబడిన విద్యార్థులకు హాస్టళ్లు నాలుగు వున్నాయి. ఈ ప్రభుత్వ హాస్టళ్లకు, విద్యార్థులకు సీట్లు (హాస్టళ్లు) వంపకం లోగడ జిల్లాకలెక్టరు ఆధ్వర్యములో లేబరు సలహా సంఘం చేసేది. ఈ సంఘంలో జిల్లాలోని అధికార అనధికారప్రభువులుండి జిల్లాలోని ఈతర గతికి చెందిన ఉన్నతపాఠశాల విద్యార్థులకు హాస్టలుసీట్లు లభింపజేసేవారు. జిల్లా పరిషత్తులు వీర్పడ్డప్రమ్మట ఈ సంఘాలు రద్దయి పరిషత్తు 3 వ స్థాయిసంఘం—జిల్లాలోని హరిజన శాసనసభ్యులు ఈ సీట్లు వంపకంచేయటం జరుగుతున్నా, జిల్లాఅంతటా ఈ విద్యార్థులకు హాస్టలు సీట్లు లభించటంలేదు. మార్కులు హెచ్చుగా వచ్చిన విద్యార్థులకే సీట్లు కేటాయించడం వల్ల, సాధారణంగా పాస్ మార్కులు వచ్చిన వారికి సీట్లు దొరకటంలేదు. ఈ విషయం చెప్పకొనేదుకు సీట్లు వంపకంచేసేసంఘంలో అనధికారప్రభువులు లేకపోవటమే. ఇందుకు ప్రభుత్వం జిల్లాలో ఉన్న అన్ని తాలూకాల్లో, తాలూకు వారీగా హెచ్చుమార్కులు చూచి హాస్టలు సీట్లు యివ్వటం, అంతేగాకహైస్కూలుకు అనుబంధంగా వున్న హాస్టలు విద్యార్థులను విన్నుకునే అవకాశాన్ని ఆయా హైస్కూలు ప్రధానోపాధ్యాయులకే యివ్వడం ఏర్పాటుచేయడం జరగాలి.

"పూజ్యులు శ్రీ శ్రీ శ్రీ మేమూరిరాంజీ రావుపంతులు కృషివల బందరులో ఉన్నత పాఠశాల, దీనికి అనుబంధంగా వసతిగృహము ఏర్పడి, యిందులో హరిజన,షెడ్యూలు, వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు సీట్లు యివ్వడము నిజమయినా, 1958 సం॥లో హైస్కూలు విద్యార్థులకు 120, కళాశాల విద్యార్థులకు 60 సీట్లు కేటాయింపుచేశారు. 1962 సం॥లో కళాశాల విద్యార్థులకు 100, హైస్కూల్ విద్యార్థులకు 90 సీట్లు యివ్వటం, 1963లో కళాశాల విద్యార్థులకు 145, హైస్కూలుకు 45 సీట్లే యివ్వటం జరిగినది. మొదటి ఫారం నుండి హైయ్యర్ సెకండరీ విద్యార్థులకు హాస్టలులో సీట్లు లభింపక ఈ విద్యార్థుల తల్లితండ్రులు ఎన్నో బాధలు పడుతున్నారు. ఈ బందరు పాటశాల, హాస్టలుకు జిల్లాలోని అనేక ప్రాంతాలనుండి ఈ తరగతులకు చెందిన విద్యార్థులు చదువు నిమిత్తం రావటం ఎన్నో ఏండ్లుగా సాగుతున్నది. ఈ హాస్టలు హైస్కూలుకు మాత్రమే చెందినది. కళాశాల విద్యార్థులకు కాదు. కళాశాలవిద్యార్థులకు అవకాశం యివ్వడం ప్రభుత్వపెద్దే, అయితే; యిందుకు ప్రత్యేకహాస్టలు నిర్మించాలేగాని, ప్రస్తుత విధానం సరికాదు. హైస్కూలు హాస్టలుకు 100 మంది విద్యార్థులకు అవకాశ మున్నట్లయితే, వెనుకబడిన, షెడ్యూలు కులాల వారికి అన్నివిధాల సహాయం నిర్వర్తిస్తుంది.

ఈ సంకటత్తరం హైస్కూలు విద్యార్థులకు హాస్టలుసీట్లు లభించనందున ఈ విద్యార్థుల సంరక్షకులు ఎన్నో బాధలకు లోనవుతున్నారు. ఇప్పుడు ప్రభుత్వ అయ్యర్ సెకండరీ పాఠశాలలుగా ఉన్నందున ప్రభుత్వమే శ్రద్ధతీసుకుని, ఈ పేద తరగతివారికి తగిన న్యాయం. సహాయం కల్పించుతారని ఆశిస్తున్నాను" అని జిల్లా హరిజన సేవాసంఘం అధ్యక్షులు, ప్రభుత్వహాయ్యర్ సెకండరీ పాఠశాల విద్యార్థుల సంరక్షకుల సంఘం ఉపాధ్యక్షులు శ్రీ లంకల్లి వెంకట్రామయ్య ప్రకటిస్తున్నారు.

మెరుపు తీర్చిన కోరు తగాదా

బెల్లగేడ్, జూలై 14 : ఇక్కడికి సమీపంలోని ఒక గ్రామానికి చెందిన పొలంనీడుగా నడిచే హక్కును గురించి కోర్టుకెక్కిన యిద్దరు సెర్పియా రైతుల వ్యవహారం, మెరుపు మూలంగా పరిష్కారమైంది.

ముగ్గురు సభ్యులుగల న్యాయస్థానం; కొత్త మార్గాన్ని గుర్తించే నిమిత్తం, సాలంగా విచారణజరుపుతూ ఉండగా, యింతలో హఠాత్తుగా కిందుగుపడి ఆ యిద్దరూ చనిపోయారు.

న్యాయస్థానం వారెవరికీ ఎట్టి గాయాలు తగలలేదు.

మునిసిపల్ కౌన్సిళ్లు థియేటర్లు నిర్మించాలి

ఫిలిం పెట్టుబడి సంస్థ అధ్యక్షుని సూచన

మద్రాసు, జూలై 14: తమిళచిత్ర నిర్మాతలెవరూ ఇంతవరకు ఆర్థిక సహాయాన్ని కోరలేదని ఫిలిం పెట్టుబడిసంస్థ అధ్యక్షులు శ్రీ జి. బి. కోటక్ నిన్న సాయంత్రం దక్షిణ భారత ఫిలిం వాణిజ్య మండలివారు చేసిన సన్మానానికి సమాధానమిస్తూ వెల్లడించారు. తెలుగుచిత్రాల నిర్మాతల వద్దనుంచి అభ్యర్థనలు చేరినవన్నారు. సంస్థ విధులు వివిధ భాషా చిత్రాలకు సమానంగా కేటాయించబడవలసి వున్నదనే వాదనను ఆమోదిస్తే తమిళ చిత్రాలకు కేటాయించినది వృథా కాగలదని వివరించారు.

చిత్రాల విడుదలకు, పంపిణీకి, తమ సంస్థ సహాయ పడలేదని, పురపాలక సంఘాలుఎక్కువ థియేటర్ల నిర్మాణంలో నిర్మాతలకు, డిస్ట్రిబ్యూటర్లకు, సహాయపడాలని కోరారు.

సంస్థ అధ్యక్షులు శ్రీ ఎ. ఎల్. శ్రీనివాసన్ మాట్లాడుతూ దేశంలో ముఖ్యమయిన కేంద్రాలలో థియేటర్ల నిర్మాణానికి పెట్టుబడిసంస్థ సహకరించాలని మూడు ముఖ్య కేంద్రాలలో నిధులు సమంగా కేటాయించాలని సూచించారు. శ్రీ పి. పుల్లయ్య వందన సమర్పించారు.

ఇంటింటికి వెళ్లి వైద్యపరీక్ష, చికిత్స

గుంటూరులో అమలుకు కొత్త పథకం : ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ వెల్లడి

గుంటూరు, జూలై 15 : పట్టణంలో ఇంటింటికి పోయి వైద్యపరీక్షచేసే కొత్త పథకాన్ని ప్రతిపాదించమని, తమ సహచర ప్రొఫెసర్ల సహాయంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించదలచామని స్థానిక గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా॥ కె. కోదండరామయ్య మొన్న వెల్లడించారు.

లయన్స్‌క్లబ్ సమావేశంలో మాట్లాడుతూ, ఔట్‌పేషంట్ వార్డులో రోగులను గద్దించి అదుపులో పెట్టేందుకు ఒక 'లయన్' (సింహము) తప్పనిసరిగా అవసరమని డా॥ కోదండరామయ్య అన్నారు. ఔట్‌పేషంట్ డిపార్టుమెంటు వ్యవహారాలు శోచనీయమైన స్థితిలో వున్నాయని, టికెట్లకొరకు రోగులు గుంపులు గుంపులుగా క్రమశిక్షణా రహితంగా దోసుకపడ్తుంటారని; కొందరు ఈ టికెట్లను ఎక్కువరేట్లకు అమ్ముకుంటున్నారని ఆయన ఒప్పుకున్నారు.

"ఇంటింటి పోయి వైద్యపరీక్షచేసి, ప్రజలకు అక్కడికక్కడ చికిత్స చేసేందుకు మేము జట్లుగా విడిపోతాము. 6 నెలల్లో పట్టణంలోని 2 లక్షల జనాభాకు వైద్యపరీక్షచేసి, అవసరమైనవారికి చికిత్స చేయదలచాము. ఇదే నిజమైన సేవ అవుతుంది. ప్రజలు ఆస్పత్రి అభివృద్ధికి అనుగుణంగా నిర్మాణాత్మకమైన సమర్థనచేస్తారని. మంచి సూచనలు చేయాలని" శ్రీ కోదండరామయ్య విజ్ఞప్తిచేశారు.

హృద్రోగానికి కాఫీకి సంబంధం

అమెరికన్ దృష్టాంతం ఖండన

న్యూయార్క్, జూలై 15 : ఒక హృద్రోగ వియోగంలో పాల్గొన్న వెయ్యిమంది పైచిలుకు పురుషులను దీర్ఘకాల పరీక్షలు చేసిన తరువాత తేలిన సారాంశాలనుబట్టి, కాఫీ అభ్యాసానికి హృద్రోగానికి సంబంధం ఉన్నదని అమెరికన్ హృద్రోగ నిపుణుల సంఘంవారి పత్రిక తన తాజా సంచికలో ప్రకటించింది.

చికాగోలోని ఇల్లినాయిస్ విశ్వవిద్యాలయ వైద్యకళాశాల ఆధ్వర్యంలో ఒక వైద్యుల బృందం నిర్వహించిన పరిశీలనను కాఫీతయారు చేసేవారి సంస్థలాలాకు సైంటిఫిక్ డైరెక్టరు నివాలుచేశారు.

'కాఫీ త్రాగటానికి, హృద్రోగానికి సంబంధంఉంది' 1108 మందిని తొమ్మిదిసంవత్సరాలు పరిశీలించగా కాఫీ ఉపయోగించటానికి తరువాత బహిర్గతమైన హృద్రోగానికి ప్రస్ఫుటమైన సంబంధంఉన్నట్లు తేలింది." అని యీ నివేదిక తెలిపింది.

కాఫీసంస్థకు చెందిన డా॥ ఎరల్‌లాన్‌హార్ట్ దీనిపై ఒక ప్రకటనచేస్తూ "కాఫీ త్రాగటానికి, హృద్రోగానికి ప్రస్తుతం విధమైన సంబంధంలేదనే నేను నిర్ణయించాను. సంబంధంఉన్నట్లు బుజువు చేయటానికి వాలా సాక్ష్యంలేదు" అన్నారు.

'కాఫీ త్రాగడం మానుకోవటం ఉన్నవారు ఎవరుఉన్నారో ఈ పరిశోధన పేర్కొనలేదు' అని ఆయన తెలియజేశారు.



శ్రీ నీలం సంజీవరెడ్డి 51 వ జన్మదినోత్సవ సందర్భంలో హైదరాబాదులో జూలై 8 న జరిగిన సభలో పరిశ్రమలమంత్రి శ్రీ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య ముఖ్యమంత్రికి ఒక పేటికను బహూకరించారు.

కాంగ్రెస్‌వారిలో అంతః కలహాలు

సంస్థను బలహీనపరుస్తాయని మంత్రి శ్రీ లాల్ బహదూర్ హెచ్చరిక

అలహాబాద్, జూలై 15 : ప్రతికూల పక్షాల ప్రభుత్వవ్యతిరేక ప్రచారాన్ని గట్టిగా ఎదుర్కోవటానికి కాంగ్రెస్ బలిష్ఠమై వుండాలనీ, అంతః కలహాలతో అల్పుకలతలతో కాంగ్రెస్‌వారు వసన్మమ బలహీన పరచరాదనీ దేశీయవ్యవహారాల మంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి నిన్నటికిక్కడ అన్నారు.

అలహాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ లాల్‌బహదూర్ ఇంకా ఇట్లా అన్నారు. ప్రతి కూలపక్షాలు పన్నుల వ్యతిరేకోద్యోగమనీ, నిర్బంధ డిపాజిట్ల పథక ప్రతికూలోద్యమమనీ ఏమేమిటో ప్రారంభిస్తున్నారు. దేశానికి పరాయిదండయాత్ర భయం ఇంకా అట్లాగే వుండగా ఇటువంటి ఉద్యమాలు సబబైతైతో ప్రజలే నిర్ణయించుకోవాలి. ఒక క్లిష్టపరిస్థితిలో ఇటువంటివి మరీ అపాయకరం. కష్టాలువచ్చినప్పుడు అధిక భారాలు వహించటానికి అందరూ సిద్ధం కావాలి.

సోషలిస్టు నాయకుడు రామమనోహర్ లోహియా అదేమి ఇదేమి అని నెహ్రూవ్యతిరేకోద్యమమే ప్రారంభించారు. శ్రీ నెహ్రూ నిర్యాణక స్థానంలోనే ఆయన ఆ ఉద్యమం సాగిస్తున్నారు. ఆ ఉద్యమాన్ని ప్రతిఘటించటంలో కాంగ్రెస్‌వారు సోషలిస్టులు వాడేటువంటి భాషను వాడవద్దని నేను కోరుతున్నాను. అటువంటి 'దుమ్మెత్తిపోసే, పని కాంగ్రెస్ వారు చేయరాదు.

త్రిపురలోపాకిస్తానీల అక్రమ ప్రవేశం

నాల్గు నెలలలో 25 వేలు: ఢిల్లీలో ముఖ్యమంత్రిచర్చలు

న్యూఢిల్లీ, జూలై 12 : జరిగిన నాల్గు నెలలలోను తూర్పు పాకిస్తాన్ నుంచి 25 వేలమంది కాందిశీకులు త్రిపురలో ప్రవేశించినట్లు త్రిపుర ముఖ్యమంత్రి శ్రీ ఎస్. ఎల్. సింగ్ నేడు ఇక్కడ తెలియజేశారు.

ఈ కాందిశీక వ్యవహారాన్ని గురించి, వారికి పునరావాసం కల్పించడం మొదలైన సమస్యలను గురించి చర్చించడానికి ఆయన ఇచ్చటకు వచ్చారు. ఈ సందర్భంలో ఆయన త్రిపుర ప్రాంతం అభివృద్ధి సమస్యలను గూర్చి గూడా చర్చిస్తారు.

ఆయన నిన్న ప్రధాన మంత్రిని కలుసుకున్నారు.

కోలారు గనుల కౌలు పొడిగింపు?

5 వేల మంది కార్మికులను తొలగించే పరిస్థితి

(స్వకీయ విలేఖరి)

బెంగుళూరు, జూలై 15 : కోలారు బంగారు గనుల కౌలును మరికొంత కాలము పొడిగిస్తే, సుమారు 5 వేల మంది గని కార్మికులు పని నుండి తొలగించబడుతారని తెలుస్తోంది. ఇలాతొలగించబడే కార్మికులకు పునరావాసం కల్పించటాన్ని మైసూరుప్రభుత్వం వ్యతిరేకించింది.

కోలారు బంగారుగనులో బంగారు ఉత్పత్తి ఖర్చు తగ్గుదల కనిపించకపోతే, ఉత్పత్తిఖర్చు అంతర్జాతీయ మార్కెట్ ధరకు సమానంగా తగ్గింపబడకపోతే కోలారు బంగారుగనులు మూడూ మూసివేయబడుతాయని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ సూచించారు.

కార్మికజనానికి పనులు కల్పించేనిమిత్తము కోలారు గనుల ప్రాంతంలో కొన్ని ఫాక్టరీలను ప్రారంభించుటకు ప్రతిపాదించబడినది.

శ్రీశైలం ఆలయ పునర్నిర్మాణం

ధేబర్ ప్రశంస : ప్రాజెక్టుస్థల సందర్శన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 14 : శ్రీశైలం దేవాలయం, ప్రాజెక్టు నిర్మాణస్థలం, అత్యద్భుతమయినవిగావున్నాయి. అసలు ఆ పవిత్రమయిన కృష్ణవేణి నామంలోనే నవనవోన్మేషమయిన విన్యాసం, లాస్యం, ద్యోతకమవుతూ వుంటాయి," అని అఖిల భారత ఖాదీమండలి అధ్యక్షులు శ్రీ యు. ఎన్. ధేబర్ నిన్న ఉదయం శ్రీశైలం దేవాలయాన్ని ప్రాజెక్టు నిర్మాణ స్థలాన్ని చూశాక ఆంధ్రపత్రిక ప్రతినిధికి చెప్పారు.

ద్వాదశ జ్యోతిర్లింగాలలోనైన శ్రీ సోమనాథ దేవాలయ జీర్ణోద్ధరణకు సర్దార్ పటేల్ చేసిన కృషిని ఇక్కడ శ్రీశైలం దేవాలయాన్ని ఉద్ధరించడానికి జరుగుతున్న కృషిని వారు పోల్చి శ్రీశైలం దేవాలయానికి శాశ్వతమయిన ఆదాయం ఏర్పాటు చేయవలసి ఉంటుందని తమ భావం అన్నారు. తాముముఖ్యమంత్రిగా వుండగా సౌరాష్ట్రంలో సోమనాథ్ దేవాలయానికి ఏటా దాదాపు రు. 1½ లక్ష ఆదాయం వచ్చే కొబ్బరి తోటలు సోమనాథస్వామికి వ్రాసి ఇప్పించామన్నారు శ్రీ ధేబర్.

శ్రీ మల్లికార్జునస్వామి దేవాలయం, లోను, శ్రీ భ్రమరాంబ అలయంలోను శ్రీ ధేబర్, శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి వెంటరాగా అర్చనాదులు జరిపించారు శ్రీశైలంక్షేత్ర రమణీయకత తమను ముగ్ధులను చేసిందన్నారు. 40 ఏండ్ల క్రితం విగ్రహారాధన విడచిన తాము ఈ క్షేత్ర లాగమనంతో చక్కని ఆనందాన్ని పొందినామని, క్షేత్రోద్ధరణకు, జరిగిన జరుగుతున్న కృషి ప్రశంసనీయమని అన్నారు.

శ్రీశైల క్షేత్రోద్ధరణకు రస్తాలు, మంచినీటి సరఫరా, విశ్రాంతి మందిరాలు వీటన్నిటికి దాదాపు రు 50 లక్షలు వెచ్చింపబడిందని, ఆంధ్రపత్రిక ద్వారా ఆంధ్ర ప్రజలు రు. 121 వేలు కానుకగా ఇచ్చారని శ్రీ ధేబర్ తెలుసుకుని తమ సంతోషాన్ని వెల్లడించారు.

సోమనాథ్ దేవాలయం జీర్ణోద్ధరణకు ఇంతవరకు దాదాపు రు. 35 లక్షలు వ్యయమైనదని, ప్రజాప లీర్వంతో కూడా జీర్ణోద్ధరణ కార్యక్రమం జరుగుతోందని అన్నారు. శ్రీ బర్‌కు దేవాలయశాఖ కమిషనరు శ్రీ పైడి లక్ష్మయ్య కార్యనిర్వాహక ఉద్యోగి శ్రీ వి. సీతారామయ్య, ప్రాజెక్టు స్థలం వద్ద శ్రీ వానిరెడ్డి సూర్యనారాయణ (మాజీ. ఇంజ) స్వాగతమిచ్చారు. కృష్ణా గోదావరి నదీజలాల తగాదా అంశంగురించి శ్రీ బర్ తెలుసుకుంటూ సీమాంధ్రులు, ఆంధ్రులు, ఉభయులలో ఒకే మనస్తత్వానికి చెందినవారు' అని చమత్కరించారు.

రాకినాడ ఆంధ్ర కళాపరిషత్తువారు నిర్వహించిన మహాకవి కాళ్ళకూరి నారాయణరావు 35 వ వర్ధంతి సభకు శ్రీ బి. ఎస్. రామమోహనరావు (తూర్పుగోదావరి సెషన్సుజడ్జి) అధ్యక్షత వహించారు.

కాంగ్రెసు లక్ష్యశుద్ధిలో ప్రజలకుఅనుమానాలు

ఉపఎన్నికల ఫలితాలపై స్వతంత్రపార్టీ కార్యదర్శి శ్రీ మసానీ వ్యాఖ్య

(స్వకీయ విలేఖరి)

బెంగుళూరు, జూలై 15 : కాంగ్రెసు కంచుకోట, గాంధీజీ జన్మస్థలమైన రాజకోట్ ఉప ఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి ఓడిపోవటానికి కారణము—కాంగ్రెసు విధానాలు, కార్యక్రమములోను, లక్ష్యశుద్ధిలోను ప్రజలకు అనుమానము ప్రబలడమేనని, అక్కడ గెలుపొందిన స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ ఎం. ఆర్. మసానీ నిన్న చెప్పారు.

మైసూరు స్వతంత్రపార్టీ సభ్యులుచేసిన సన్మానికి సమాధానమిస్తూ, కాంగ్రెసు విధానాలను, కార్యక్రమాలను రాజకోట్ నియోజకవర్గ ప్రజలు ద్వేషిస్తున్నారని శ్రీ మసాని అన్నారు ఆయన ఇంకా యిలా అన్నారు : కమ్యూనిస్టులు తప్ప తక్కిన రాజకీయపార్టీలే గాక ప్రభుత్వోద్యోగులు, కార్మికజనము కూడ రాజకోట ఉప ఎన్నికలో నన్ను బలపరచారు.

వర్మిట్ కోటా లైసెన్సు రాజ్యాన్ని, కేవలం లిజాన్ని స్థాపించేందుకు, స్థిరంగా అధికారాన్ని హస్తగతంచేసుకోడానికి — నిర్వచించబడని సోషలిజం కాంగ్రెసుకు బురఖా. కాంగ్రెసు ద్వంద్వ నీతిని రాజకోట ప్రజలు బయల్పరచారు. చాలా మంది నిజమైన కాంగ్రెసు వాదులు కూడా కోటింగ్‌లో పాల్గొనకుండా నేను గెలవడానికి సహాయపడ్డారు.

కాంగ్రెసు ప్రభుత్వాలు, తటస్థవిధానము పోవాలి. దేశ పరిపాలనావ్యవస్థలో మార్పుకు యిది నమయము."

శ్రీయుతులు వి. పి. మీనన్, జనరాజ్ హెగ్డే, డి. వి. గుండప్పగార్లు కూడా ఉపన్యసించారు.

జగన్ - బరన్‌హాం సమాలోచనలు

సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు గురించి

జార్జిటౌన్, జూలై 14 : ప్రధాని చెడ్డి జగన్ నేడు తన ప్రధాన ప్రతికక్షిఅయిన ఫోర్ బెస్ బరన్‌హాంను కలుసుకొంటున్నారు.

సంకీర్ణప్రభుత్వం ఏర్పాటు చేయటంద్వారా దేశాన్ని ఎదుర్కొన్న ఇబ్బందులను తొలగించి స్వాతంత్ర్య సంపాదనకు ప్రయత్నిద్దామనే ఉద్దేశంతోటే ఈసమావేశం జరుగుతున్నట్లు తెలిసింది.

ఆదిలో వీరిద్దరూ పీపుల్స్ ప్రోగ్రెసివ్ పార్టీలోనే వుండేవారు. 1955 లో శ్రీ బరన్‌హాం చీలిపోయి పీపుల్స్ నేషనల్‌కాంగ్రెస్ పెటారు. పి. పి. పి. లో భారతీయ సంతతి సభ్యులు ఎక్కువ. రెండవదాంట్లో నీగ్రోలు ఎక్కువమంది. ఈ రెండు వర్గాలమధ్య అనుమాన వాతావరణంవల్ల ఇటీవల కొట్లాటలు వగైరాలతో అశాంతి నిర్వచించినంగతి తెలిసిందే,

ఈ దేశపు ప్రముఖులలో ఈ ఇద్దరి తర్వాత వారైన, కన్సర్వేటివ్ యునైటెడ్ ఫోర్స్—నాయకుడు పీటర్ దాగ్సూర్ సంకీర్ణ ప్రభుత్వంలో చేరటానికి తామూ తయారేనని, కాని తమనెవరూ పిలవలేదనీ అన్నారు.

గయానాకుస్వాతంత్ర్యం

శాండిస్ వివరణ

జార్జిటౌన్, జూలై 15 : రాజకీయవేత్తలు పరస్పరం సహకరించుకోవాలని, వివిధ జాతులు శాంతిని కాపాడుకోవాలని బ్రిటిష్ కామన్వెల్త్ మంత్రి శ్రీ డంకన్ శాండిస్ నిన్న ఒక విజ్ఞప్తిచేసి తమ పదురోజుల బ్రిటిష్ గయానా కార్యక్రమం ముగించుకున్నారు.

విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ రాజకీయవేత్తలు తమ విశేషాలు తాము పరిష్కారం చేసుకోలేకపోతే, బ్రిటన్ తగు చర్యలు తీసుకోవలసి వస్తుందనిహెచ్చరించారు. స్వాతంత్ర్యం ప్రసాదించాలంటే ముందు ప్రశాంతత, స్థిరత్వం, నిస్వార్థత అన్నారు. సంయుక్త ప్రభుత్వనిర్మాణం నిమిత్తం చర్చలకై నిన్న శ్రీ చెడ్డిజగన్, ప్రతిపక్షనాయకుడు శ్రీబరన్‌హాం మొదటి సమావేశం జరిపారు. తిరిగి వచ్చే గురువారం సమావేశమవుతారు.

బాప్టిస్టు మిషన్ ఆస్పత్రి

నెల్లూరు, జూలై 10: స్థానిక అమెరికన్ బాప్టిస్టు ఆస్పత్రి వార్షికోత్సవము మాజీ పార్లమెంటు సభ్యుడు శ్రీ ఆర్. ఎల్. రెడ్డి అధ్యక్షతన జరిగినది. ఈ ఆస్పత్రిని పిల్లలు, స్త్రీలకొరకు అమెరికన్ మిషన్‌శాఖ 1890 లో ప్రారంభించారు. 34 మంది రోగులతో ప్రారంభింపబడిన ఈ ఆస్పత్రిలో యిప్పుడు మగవారికి కూడా చికిత్సచేస్తున్నారు. స్వ. వి.

గమనిక

తూర్పుగోదావరి జిల్లా, అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణస్వామి వారి మహాక్షేత్రమున శ్రావణ శుద్ధ విధియ 22-7-63 శ్రీ స్వామివారి జన్మదినోత్సవం లగాయితు శ్రీ స్వామివారి వ్రతముల రేట్లు హెచ్చింపబడినవి:

(1) వ్రతము రు. 5-50
(2) మణియార్డరుద్వారా వ్రతము రు. 6-75

"రత్నగిరి" అన్నవరం. 6-7-63. } దేవస్థానం మేనేజరు.

మఫత్‌లాల్ గ్రూప్
అద్దకపు ప్రింట్లు

న్యూ కోరల్ (కోరల్) అహమదాబాద్ . న్యూ కోరల్, కలికాలో ప్రింటర్స్, బొంబాయి . ప్రింటర్స్ (న్యూ రైనా), బొంబాయి . ప్రింటర్ దేవిక . పాసూన్, బొంబాయి . పాసూన్ (న్యూ యూనియన్) బొంబాయి . సూరజ్‌కాటన్ సూరత్ . మదన్‌లాల్ ప్రింట్, కలకత్తా.

Ayers MGP. 345-TL



Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at the Andhra Patrika Press: 6 & 7, Thambu Chetty Street, Madras 1. Editor: S. Sambhu Prasad, Phone: Madras 22244 & 21747 Hyderabad: 42703